

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | సోమవారం 07-04-2025 | సంపుటి - 22 | సంచిక - 343 | రూ : 4 | పేజీలు: 8




## కన్నుల పండువగా శ్రీరాముడి శోభాయాత్ర

హైదరాబాద్: శ్రీరామ నవమిని పురస్కరించుకొని హైదరాబాద్ మహానగరంలో శ్రీరాముడి శోభాయాత్ర వైభవంగా జరుగుతోంది. ధూల్‌పేటలో ప్రారంభమైన శోభయాత్ర కోఠి హనుమాన్ వ్యాయామశాల వరకు సాగనుంది. జై శ్రీరామ్ నామస్మరణతో నగర వీధులు మార్మోగిపోతున్నాయి. నగర నలుమూలల నుంచి సీతా రాములు, లక్ష్మణుడు, హనుమాన్ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకొస్తున్నారు. ఈ రమణీయ ఘట్టంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కేవలం నగర ప్రజలు మాత్రమే కాకుండా వందల సంఖ్యలో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు కూడా శోభాయాత్రలో పాల్గొన్నారు. ఈ క్రమంలో రోడ్లన్నీ కాషాయరంగును పులుముకున్నాయి. శోభాయాత్ర దృష్ట్యా హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. మొత్తం 6.2 కిలోమీటర్ల మేర శ్రీరాముడి శోభాయాత్ర కొనసాగనుంది. ఈ నేపథ్యంలో పోలీసులు పటిష్ఠ భద్రత ఏర్పాట్లు చేశారు. మొత్తం 20 వేల మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు.



## రాములోరికి పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం రేవంత్

భద్రాచలం: భద్రాచలంలో సీతారాముల కల్యాణోత్సవానికి సీఎం రేవంత్‌రెడ్డి సతీమణి గీతతో కలిసి హాజరయ్యారు. స్వామి వారికి రాష్ట్రప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. కల్యాణ వేడుకను తిలకించేందుకు ఆలయానికి భక్తులు భారీగా తరలి వచ్చారు. దీంతో ప్రాంగణమంతా రామ నామస్మరణతో మార్మోగుతోంది. తితిదే తరఫున ఛైర్మన్ బీఆర్ నాయుడు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.



## ఆ కలెక్టరేట్‌కు వెళ్తే.. లైబ్రరీలో ఎంచక్కా చదువుకోవచ్చు!

ఏదైనా కార్యాలయానికి వెళ్లినప్పుడు అధికారులు అందుబాటులో లేకుంటేనో.. వారు సమావేశాల్లో ఉంటేనో.. వసారాల్లో గంటల కొద్ది నిరీక్షించడం ఎంతో ఇబ్బందిగా అనిపిస్తుంది కదూ..! అదే.. కూర్చోవడానికి ఓ చక్కటి గది, చదువుకోవడానికి పుస్తకాలు ఉంటే..? సమయం ఎంత అయిందో కూడా తెలియదు!! కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అదే పనిచేశారు. తనను కలిసేందుకు వచ్చే సందర్శకులు ఇబ్బందులు పడకుండా, కలెక్టరేట్ ఉద్యోగులు భోజన విరామ సమయంలో సమయాన్ని వృథా చేయకుండా చదువుకోవడానికి తన కార్యాలయం ఎదుట లైబ్రరీని ఏర్పాటుచేశారు. కలెక్టరు ప్రత్యేక చొరవచూపి.. గతంలో స్టోర్ రూంగా ఉపయోగించిన గదిలో 8 నెలల కిందట 200 పుస్తకాలను సమకూర్చారు. కార్యాలయానికి వస్తున్న సందర్శకులు, భోజన విరామంలో ఉద్యోగులు వాటిని చదువుతూ సమయాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు.

## బ్రిజేశ్ కుమార్ ట్రైబ్యునల్ ఎదుట స్వయంగా హాజరవుతా

**: ఉత్తమ్**



హైదరాబాద్: కృష్ణా, గోదావరి జలాలపై విచారణకు బ్రిజేశ్ కుమార్ ట్రైబ్యునల్ ఎదుట స్వయంగా హాజరవుతానని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర సాగునీటి ప్రాజెక్టుల ప్రస్తుత స్థితిపై న్యాయవాదులు, నీటి పారుదలశాఖ ఉన్నతాధికారులతో మంత్రి ఉత్తమ్ ఆదివారం చర్చలు జరిపారు. కృష్ణా జలాల వివాదాలపై వాదనలు వినిపిస్తున్న న్యాయబృందంతో చర్చించారు. ఈ నెల 15, 16, 17 తేదీల్లో జరగనున్న విచారణ అంశాలపై ఆరా తీశారు. వాదనలు వినిపిస్తున్న న్యాయ బృందానికి పూర్తి సహకారం ఇస్తామన్న ఆయన.. వక్రీకృత నీటి కేటాయింపుల వల్ల తెలంగాణ ప్రజలు నష్టపోయారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అసమతుల్యతను సరిదిద్దడానికి కట్టుబడి ఉందన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటంలో ఒక్క అవకాశాన్ని కూడా వదులుకోబోమని తేల్చి చెప్పారు.

## భద్రాచలంలో వైభవంగా శ్రీరామ నవమి వేడుకలు..

### భారీగా తరలివచ్చిన భక్తులు





(మొదటిపేజీ తరువాయి)

శాంతి కుమారి ఇప్పటికే ఆలయం వద్దకు చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ పరిసరాల్లో పోలీసులతో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. మిథిలా మండపంలో ఉదయం 10.30 గంటలకు కల్యాణ పూజలు ప్రారంభమయ్యాయి. మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఇవి సాగుతాయి. వేద మంత్రోచ్చరణ మార్మోగుతుండగా అభిజిత్ లగ్నం సమీపించగానే జీలకర్ర బెల్లం మిశ్రమాన్ని సీతారాములవారి శిరస్సుపై ఉంచుతారు. ఇది శుభ ముహూర్తం. జగత్ కల్యాణ శుభ సన్నివేశం. తలంబ్రాల వేడుక అనంతరం బ్రహ్మ బంధనం వేస్తారు. దీన్ని బ్రహ్మముడి అంటారు. చతుర్వేదాలతో నూతన దంపతులకు ఆశీర్వచనం పలుకుతారు. సాధారణంగా కల్యాణంలో రెండు సూత్రాలు ఉంటాయి. ఇక్కడ భక్త రామదాసు ఎంతో వాత్సల్యంతో తయారు చేసిన పతకాన్ని కలిపి మూడు సూత్రాలను సీతమ్మవారికి ధరింపజేయడం ఈ క్షేత్రం ఆచారం.

## ఎల్పీజీ వినియోగదారుల బదిలీ విధానం నిలిపివేత

**: గ్యాస్ కంపెనీల నిర్ణయంపై హైకోర్టు స్టే**

హైదరాబాద్: ఆయిల్ కంపెనీలు తీసుకొచ్చిన గ్యాస్ వినియోగదారుల బదిలీ, మార్కెట్ పునర్నిర్మాణం వినియోగదారు బదిలీతో ప్రాంతాల వారీగా నిర్వహణ' విధానంపై హైకోర్టు మూడు వారాలపాటు స్టే మంజూరు చేసింది. ఆ విధానం కొనసాగింపునకు సంబంధించి ఏజెన్సీలు లేవనెత్తిన అభ్యంతరాలపై పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, హిందూస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్‌లకు ఆదేశాలు జారీచేస్తూ విచారణను 16కు వాయిదా వేసింది. ఫిబ్రవరి 21న ఆయిల్ కంపెనీలు తీసుకువచ్చిన వినియోగదారుల బదిలీ విధానాన్ని సవాలు చేస్తూ శ్రీనివాస ఎంటర్‌ప్రైజెస్‌తోపాటు 33 గ్యాస్ ఏజెన్సీలు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశాయి. దీనిపై జస్టిస్ ఎన్.వి.శ్రవణ్‌కుమార్ ఇటీవల విచారణ చేపట్టి పై ఆదేశాలు జారీచేసింది. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది ఎ.సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. "ఏళ్ల తరబడి ఏజెన్సీలు రీఫిల్ సిలిండర్లను విక్రయిస్తున్నాయి. పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టి, సిబ్బంది నియామకాలు చేపట్టి వినియోగదారులకు సేవలు అందిస్తున్నాయి. ఈ దశలో కొత్త విధానం తీసుకువస్తే వీరికి నష్టం వాటిల్లుతుంది. 2018లోనూ ఈ కంపెనీలు మార్కెట్ పునర్నిర్మాణం, వినియోగదారుల బదిలీ విధానాన్ని ప్రవేశపెట్టగా.. ఏజెన్సీల పిటిషన్ల నేపథ్యంలో.. ఆ విధానం ఏకపక్షం, అసమంజమని పలు హైకోర్టులు కొట్టివేశాయి. ఆయిల్ కంపెనీలు సుప్రీం కోర్టును ఆశ్రయించగా ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయలేదు. ఈ దశలో మళ్లీ వినియోగదారుల బదలాయింపు విధానాన్ని తీసుకువచ్చాయి" అని వివరించారు. గ్యాస్ కంపెనీల తరఫున



సీనియర్ న్యాయవాది బి.మయూర్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ ఈ పిటిషన్ వేసే అర్హత ఏజెన్సీలకు లేదన్నారు. ఈ విధానంతో కొత్త పంపిణీదారులకు గిట్టుబాటు అయ్యేలా చూడాలన్నదే లక్ష్యమన్నారు. ఏజెన్సీలకు కంపెనీలతో సంబంధంలేదని చెప్పారు. ఇరుపక్షాల వాదనలను విన్న న్యాయమూర్తి.. గ్యాస్ కంపెనీలు తెచ్చిన కొత్త విధానంపై మూడు వారాలపాటు స్టే ఇస్తూ ఆదేశాలు జారీచేశారు.

## నాగార్జునసాగర్ జలాశయం వద్ద స్వల్ప అగ్నిప్రమాదం

నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ జలాశయం వద్ద మరోసారి అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. నాగార్జునసాగర్ ఎర్త్ డ్యాం దిగువ భాగంలో అగ్నిప్రమాదం జరిగింది. ఎండిన గడ్డికి మంటలు అంటుకుని ఒక్కసారిగా ఎగిసిపడ్డాయి. అక్కడే ఉన్న భద్రతా సిబ్బంది సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది.. ఫైర్ ఇంజిన్లతో వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు. మంటల ధాటికి విద్యుత్ తీగలు, సీసీ కెమెరా కేబుళ్లు కాలిపోయినట్లు సమాచారం. గడిచిన నెల రోజుల్లో.. నాగార్జునసాగర్ జలాశయం సమీపంలో అగ్ని ప్రమాదం జరగడం ఇది నాలుగో సారి అని స్థానికులు చెబుతున్నారు.



# పోలీసు నియామకాల్లో అగ్నివీరులకు 20% రిజర్వేషన్లు.. ఏ రాష్ట్రంలోనంటే!

అగ్నివీర్‌లకు సంబంధించి హరియాణా ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. తమ రాష్ట్రంలో పోలీసు నియామకాల్లో అగ్నివీరులకు 20శాతం రిజర్వేషన్లు కల్పించనున్నట్లు ప్రకటించింది. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ వెల్లడించారు. అగ్నివీరుల నమోదు కోసం ప్రత్యేకంగా ఓ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ అధ్యక్షతన పంచకులలో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రాష్ట్రం నుంచి 2022-23లో 2,227 మంది, 23-24లో 2,893 మంది ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌లలో చేరారని గుర్తుచేశారు. త్రివిధ దళాల్లో సర్వీసు పూర్తిచేసుకున్న అగ్నివీరుల భవిష్యత్తును కాపాడేందుకు తమ రాష్ట్రం కీలక నిర్ణయం తీసుకుందన్నారు.



నియామకాల్లో వారికి 20శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, దేశంలో ఈ తరహా నిర్ణయం తీసుకున్న తొలి రాష్ట్రంగా నిలిచిందన్నారు. రాష్ట్రంలో చేపట్టే కానిస్టేబుళ్లు, ఫారెస్టు గార్డు, జైలు వార్డెన్ల నియామకాల్లో అగ్నివీర్‌లకు 10శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని గతేడాది అసెంబ్లీ ఎన్నికల ముందు భాజపా హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ దిశగా చర్యలు చేపట్టిన ప్రభుత్వం.. హరియాణా అగ్నివీర్ పాలసీ-2024ను తీసుకువచ్చింది. తాజాగా 20శాతం మేర రిజర్వేషన్లు కల్పించనున్నట్లు ప్రకటించింది. వీటితోపాటు స్వయం ఉపాధిని ఎంచుకునే వారికి అవసరమైన సబ్సిడీలను సైతం అందిస్తామని తెలిపింది.



## నిరవధిక నిరాహార దీక్ష విరమించిన జగ్జీత్ సింగ్ దల్లేవాల్

దిల్లీ: దేశంలోని అన్నదాతల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రైతు నేత జగ్జీత్ సింగ్ దల్లేవాల్ చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షను నేడు విరమించారు. పంటలకు కనీస మద్దతు ధరపై చట్టబద్ధమైన హామీతో పాటు పలు డిమాండ్ల కోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు గతేడాది నవంబర్ 26న ఆయన ఈ దీక్ష చేపట్టిన విషయం తెలిసిందే. దానిని విరమించుకోవాలని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, కేంద్ర రైల్వేశాఖ సహాయమంత్రి రణ్‌వీత్‌సింగ్ బిట్టు విజ్ఞప్తి చేసిన మరుసటి రోజు ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు పంజాబ్‌లోని ఫతేగఢ్ సాహిబ్ జిల్లాలోని సిర్హింద్‌లో నిర్వహించిన 'కిసాన్ మహా పంచాయత్'లో నిరవధిక నిరాహార దీక్షను విరమిస్తున్నట్లు దల్లేవాల్ ప్రకటించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. 'ఆమరణ నిరాహార దీక్ష విరమించాలని మీరంతా నన్ను కోరారు. ఈ ఉద్యమాన్ని జాగ్రత్తగా నడిపినందుకు మీకు రుణపడి ఉంటాను. మీ సెంటిమెంట్లను నేను గౌరవిస్తూ.. మీ ఆదేశాలను పాటిస్తున్నా'' అని వ్యాఖ్యానించారు. సంయుక్త కిసాన్ మోర్చా, కిసాన్ మజ్దూర్ మోర్చా (కేఎంఎం) కలిసి ఏర్పాటు చేసిన వేదికలో కీలక నేతగా ఉన్న జగ్జీత్‌సింగ్ దల్లేవాల్ కేంద్రం తమ డిమాండ్లను అంగీకరించాలని కోరుతూ గతేడాది నవంబర్ 26న నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం జనవరిలో రైతులను చర్చలకు ఆహ్వానించడంతో దీక్ష చేపట్టిన స్థలంలోనే వైద్య సాయం తీసుకొనేందుకు ఆయన అంగీకరించారు. కానీ, తన నిరాహార దీక్షను మాత్రం కొనసాగిస్తూ వచ్చారు. ఈ క్రమంలోనే శనివారం కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ట్వీట్ చేశారు. కేంద్రంతో రైతు సంఘాల ప్రతినిధుల చర్చలు కొనసాగుతున్నాయని.. మే 4న ఉదయం 11గంటలకు సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. దల్లేవాల్ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.



## పాంబన్ వంతెన ప్రారంభం.. స్టాలిన్ గైర్హాజరు

తమిళనాడులోని రామనాథపురం జిల్లాలో రూ.535 కోట్లతో.. ఆధునిక సాంకేతికతతో నిర్మించిన పాంబన్ వంతెనను ప్రధాని మోదీ నేడు ఆవిష్కరించారు. అయితే, ఈ కార్యక్రమానికి రాష్ట్రముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ గైర్హాజరయ్యారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియకు సంబంధించి కేంద్రానికి, తమిళనాడు ప్రభుత్వానికి మధ్య వివాదం జరుగుతున్న నేపథ్యంలో ప్రధాని కార్యక్రమానికి సీఎం హాజరుకాకపోవడం గమనార్హం. తమిళనాడులోని రామేశ్వరంలో కొత్త పాంబన్ వంతెనను ప్రధాని మోదీ ప్రారంభించిన సమయంలోనే.. మరోచోట ఓ కార్యక్రమంలో స్టాలిన్ పాల్గొని ప్రసంగించారు. పార్లమెంటులో రాజ్యాంగ సవరణతో న్యాయమైన డీలిమిటేషన్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రక్రియ విషయంలో రాష్ట్ర ప్రజలకు ఉన్న భయాలను తొలగిస్తానని ప్రధాని హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పార్లమెంటరీ సీట్లలో తమ రాష్ట్ర వాటా శాతంలో మార్పు లేకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. 2001లో అప్పటి ప్రధానమంత్రి వాజ్‌పేయి పాటించిన నిబద్ధతను నిలబెట్టుకోవాలని కేంద్రానికి సూచించారు. 2026 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ అమలు చేస్తే తమిళనాడు, ఇతర దక్షిణాది రాష్ట్రాలు పార్లమెంటులో న్యాయమైన ప్రాతినిధ్యాన్ని కోల్పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు.

## మూడు కోచ్‌లతో మెట్రో రైళ్లు.. దేశంలో తొలి ప్రత్యేక కారిడార్ ఇదే!

దిల్లీ: దేశంలోనే తొలిసారి మూడు కోచ్‌లతో నడిచే మెట్రో రైళ్లు పట్టాలెక్కేందుకు రంగం సిద్ధమవుతోంది. దేశ రాజధాని దిల్లీ నగరంలో స్వల్ప దూరం ప్రయాణించేవారికి సేవలందించడమే లక్ష్యంగా ఈ తరహా రైళ్లు నడపనున్నారు. ఈ మేరకు ప్రత్యేక మెట్రో కారిడార్ నిర్మాణ పనులు కొనసాగుతున్నట్లు దిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ వెల్లడించింది. లజపత్ నగర్ సాకేత్ జీ బ్లాక్ రూట్‌లో మూడు కోచ్‌ల రైళ్ల సర్వీసుల కోసం దీన్ని నిర్మిస్తున్నారు. దిల్లీ మెట్రో నాలుగో దశలో భాగంగా ఎనిమిది కి.మీల మేర ఈ ప్రాజెక్టు సిద్ధం చేస్తున్నారు. కనెక్టివిటీని పెంచడం, ప్రస్తుతం ఉన్న కారిడార్లతో సులువుగా ఇంటర్‌ఛేంజ్ కోసం ఈ లైన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు డీఎంఆర్‌సీ అధికారులు తెలిపారు. స్వల్ప దూర ప్రయాణం చేసే



వారి కోసం ఈ కారిడార్‌లో మూడు కోచ్‌ల రైళ్లు నడపుతామని చెప్పారు. ప్రయాణికుల రద్దీ అంచనాల ఆధారంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఒక్కో కోచ్‌లో దాదాపు 300 మంది (కూర్చొని, నిలబడి) ప్రయాణించవచ్చని, తద్వారా ఒక ట్రిప్‌లో 900 మంది గమ్యస్థానాలకు చేరుకోవచ్చన్నారు. కారిడార్‌లో ఎనిమిది స్టేషన్లు ఉంటాయని తెలిపారు. 2024 మార్చిలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయగా.. 2028 నాటికి పనులు పూర్తయ్యే అవకాశం ఉంది.

## 'రాజా బాబు' ఓటమిని భరించలేకపోతున్నారు

హిమాచల్ ప్రదేశ్ మంత్రి విక్రమాదిత్య సింగ్‌పై భాజపా ఎంపీ కంగనా రనౌత్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రాజా బాబు అయినందునే ఆయన గత లోక్‌సభ ఎన్నికల్లో ఎదురైన ఓటమిని భరించలేకపోతున్నారని విమర్శించారు. మండీలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ విక్రమాదిత్య సింగ్ సహా ఆయన తల్లి, కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు ప్రతిభా సింగ్‌పై నిప్పులు చెరిగారు. రాజకీయాల్లో పోటీ ఉండాలని, కానీ అవి హద్దులు దాటకూడదని వ్యాఖ్యానించారు. ''విక్రమాదిత్య సింగ్ ఓటమిని భరించలేకపోతున్నారు. మండీ మాజీ ఎంపీ ప్రతిభా సింగ్, ఆమె కుటుంబం ఈ ప్రాంతాన్ని 40 ఏళ్లుగా పాలించారు. కానీ, ఎంపీ నిధుల్లో ఒక్క పైసా కూడా ఖర్చు చేయలేదు. లోక్‌సభలో ఈ ప్రాంత ప్రజల పక్షాన ఒక్కసారి కూడా వారు గళాన్ని విప్పలేదు'' అని కంగన ఆరోపించారు. మండీ నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి తనకో విజన్ ఉందని చెప్పిన కంగన... సువిశాల, విభిన్న భౌగోళిక స్వరూపం కలిగినప్పటికీ ప్రకృతి వైపరీత్యాలతో సవాళ్లు ఉన్నాయని వెల్లడించారు. రైల్వేలు, విద్యుత్, కమ్యూనికేషన్‌తోపాటు భార్మౌర్, పాంగీ వంటి మారుమూల ప్రాంతాలకు మౌలిక సదుపాయాలు లేవన్నారు. సొరంగాలు, రోడ్ల నిర్మాణానికి సంబంధించి ఎప్పటి నుంచో డిమాండ్లు ఉన్నాయని, ఈ అంశాలను తాను లోక్‌సభలో లేవనెత్తుతున్నానని కంగనా చెప్పారు. ఆరుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన వీరభద్రసింగ్ కుమారుడు విక్రమాదిత్య సింగ్.. రాంపూర్ రాజకుటుంబ వారసుడు. గత లోక్‌సభ ఎన్నికల్లో మండీ స్థానం నుంచి పోటీ చేసి ఓటమిపాలయ్యాడు. ఆయనపై కంగనా రనౌత్ విజయం సాధించి తొలిసారి పార్లమెంటులో అడుగుపెట్టారు. ఈ క్రమంలో ఆమెపై విక్రమాదిత్య



ఇటీవల తీవ్ర విమర్శలు చేశారు. మండీ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ.. నియోజకవర్గంలో ఆమె కనిపించడం లేదన్నారు. ఎంపీగా ఎన్నికైనప్పటి నుంచి కేవలం రెండుసార్లే నియోజకవర్గంలో చూశానని, ఓసారి ప్రైవేటు రెస్టరంట్ ఓపెనింగ్ సమయంలో, మరోసారి ఓ కార్యక్రమంలో మాత్రమే చూశానని చెప్పారు. ఆ కామెంట్లకే కంగన ఇప్పుడు సమాధానమిచ్చారు.

## సీపీఎం నూతన సారథిగా ఎం.ఎ.బేబీ ఎన్నిక

ప్రముఖ వామపక్ష పార్టీ సీపీఎం నూతన ప్రధాన కార్యదర్శిగా కేరళ మాజీ మంత్రి ఎం.ఎ.బేబీ ఎన్నికయ్యారు. తమిళనాడులోని మదురైలో జరిగిన సీపీఎం 24వ మహాసభల్లో ఆయన్ను కొత్త సారథిగా ఎన్నుకున్నారు. గతేడాది సీతారాం ఏచూరి మృతి అనంతరం ప్రధాన కార్యదర్శి పదవి ఖాళీగా ఉంది. దీంతో పార్టీ తాత్కాలిక సమన్వయకర్తగా సీనియర్ నేత ప్రకాశ్ కారాట్ వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే.

**85మందితో కేంద్రకమిటీ ఎన్నిక**

ఈ నేపథ్యంలో మదురైలో జరిగిన సీపీఎం 24వ మహాసభలు నేటితో ముగిశాయి. ఈ మహాసభ 85మంది సభ్యులతో పార్టీ కేంద్ర కమిటీని ఎన్నుకుంది. నూతన కేంద్ర కమిటీ.. పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎంఏ బేబీని, 18 మందితో కొత్త పొలిట్‌బ్యూరోను ఎన్నుకుంది. కేంద్ర



కమిటీలో 20శాతం మంది మహిళలే ఉండటం విశేషం. సీపీఎం ప్రధాన కార్యదర్శి పదవి రేసులో సీనియర్ నేతలు ఎం.ఎ.బేబీ, అశోక్ ధవలే, మహమ్మద్ సలీం, బి.వి.రాఘవులు, బృందా కారాట్ పేర్లు ప్రముఖంగా వినిపించాయి. అయితే.. పార్టీలో ఓ వర్గం ఆలిండియా కిసాన్ సభ (ఏఐకేఎస్) అధ్యక్షుడైన అశోక్ ధవలేకు మద్దతు ఇచ్చినట్లు సమాచారం. 1954లో కేరళలోని ప్రాక్కుళంలో పి.ఎం. అలెగ్జాండర్, లిల్లీ అలెగ్జాండర్ దంపతులకు ఎం.ఎ.బేబీ జన్మించారు. విద్యార్థి దశలో కేరళ స్టూడెంట్స్ ఫెడరేషన్ (ప్రస్తుతం ఎస్ఎఫ్ఐ)లో చేరికతో రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐలలో పలు స్థాయిల్లో పోరాటాల్లో చురుగ్గా పనిచేశారు. 1986 నుంచి 1998 వరకు రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. ఆతర్వాత కుందర నియోజకవర్గం నుంచి 2006 నుంచి 2016వరకు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఈ క్రమంలోనే 2006నుంచి 2011వరకు కేరళ విద్యాశాఖ మంత్రిగా సేవలందించారు.

# గిరిజన కుటుంబం ఇంట్లో భోజనం చేసిన ముఖ్యమంత్రి, మంత్రులు





ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: తెలంగాణ రాష్ట్రంలోని దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న నిరుపేదలందరికీ పూర్తి స్థాయిలో ఆహార భద్రత కల్పించేందుకు రాష్ట్రం మొత్తం పూర్తి స్థాయిలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టారని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు.ఆదివారం భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న అనంతరం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, వ్యవసాయ, మార్కెటింగ్ చేనేత జౌళి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లా శాసనసభ్యులు, కుటుంబ సభ్యులతో కలిసి సారపాక లోని తాళ్ల గొమ్మురు గ్రామంలోని నాయక్ పోడ్ గిరిజన తెగకు చెందిన బూరం శ్రీనివాస్ ఇంట్లో సన్న బియ్యంతో తయారుచేసిన వంటకాలను ఆయన చవి చూశారు. శ్రీరామనవమి పండుగ సందర్భంగా తన ఇంటికి భోజనానికి తెలంగాణ రాష్ట్రాన్ని పాలించే ముఖ్యమంత్రి రావడంతో ఆ కుటుంబానికి , ఆ గ్రామంలోని ప్రజల ఆనందానికి అవధులు లేవని తమ గ్రామంలోని నిరుపేదలైన గిరిజన కుటుంబంలో భోజనం చేయడానికి వచ్చిన ఆయనకు సన్న బియ్యం తో పాటు పాయసం, పులిహోర, సేంద్రీయ ఎరువులతో పండించిన తోటకూర పప్పు, గోంగూర చట్నీ, బెల్లం పానకం, వడపప్పు , ఇతర ఆహార పదార్థాలను వడ్డించారు. ముఖ్యమంత్రి సంతోషంగా తనివి తీర భోజనము చేసిన తర్వాత కుటుంబ సభ్యులను అభినందించి ఆయన మాట్లాడుతూ నిరుపేదలందరికీ ఆహార భద్రత కల్పించేలా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ఉగాది పండుగ నుంచి ప్రారంభించామని సన్న బియ్యం పంపిణీ వలన ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని, చరిత్రరాత్మకమైన ఘట్టంలో ప్రజలను భాగస్వాములను చేస్తున్నామని, 80 శాతానికి పైచిలుకు బడుగు బలహీన, దళిత, గిరిజన, మైనార్టీ నిరుపేద ప్రజలు లబ్ధి పొందుతున్నారని అన్నారు.అనంతరం బూరం శ్రీనివాసరావు తల్లి శంకరమ్మ తన భర్త జిసిసి సేల్స్ మెన్ గా పనిచేసే 2015లో పదవి విరమణ పొందాడని, తన కుమారుడు ఎంఏ బీఈడీ వరకు చదువుకొని కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడని, తన కూతురు చిన్నప్పటినుండే మానసికంగా సైకాలజీ కలగా కనుచూపు లేక చాలా అవస్థలు పడుతున్నామని సీఎం దృష్టికి తీసుకురాగా వారి కుటుంబానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, తాసిల్దార్ ముజ్మిల్ ఖాన్ వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీరామ నవమి వేడుకలు



ప్రజాస్ఫూర్తి, కాప్రా : కుషాయిగూడ శ్రీ కంఠ మహేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం శ్రీరామ నవమి సందర్భంగా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ సీతా రాముల వారి కళ్యాణం అంగరంగ వైభవంగా ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది. సీతా దేవీ రాంచంద్ర ప్రభువుల కళ్యానాన్ని కుషాయిగూడ వాసులు పనగట్ల రామరాజు గౌడ్ మరియు బుడంపల్లి వెంకటేష్ గౌడ్ దంపతులు కళ్యాణం జరిపించడం జరిగింది. ఈ కళ్యాణంలో వేల సంఖ్యలో భక్తులు పాల్గొని కల్యాణ మహోత్సవాన్ని విక్షించడం జరిగింది. ఈ కల్యాణ మహోత్సవంలో కాటమయ్య దేవాలయ కమిటీ సభ్యులు కుషాయిగూడ గ్రామ పెద్దలు , గౌడ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్ కు ఘన సత్కారం



రాజాపేట, ప్రజా స్ఫూర్తి : రాజాపేట పట్టణానికి చెందిన బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్ ను ఆదివారం అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద పురగిర క్షత్రియ కులస్తులు సత్కరించారు. శ్రీరామనవమి సందర్భంగా ఆలయం వద్ద శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో జరగగా పురగిర క్షత్రియ కులస్తులు గ్రామంలోని ఇతర కులాలకు చెందినవారు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మంచాల భద్రయ్య, మాడిశెట్టి సత్యనారాయణ, సోమసాని రాజమల్లయ్య ఇతర నాయకులు పెద్దలు పాల్గొనగా అనంతరం అన్నప్రసాద కార్యక్రమం జరిగింది. కార్యక్రమం సందర్భంగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్ ను శాలువా పూలమాల తో సత్కరించి అభినందించారు.

## ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు దోహదం




ప్రజాస్ఫూర్తి, కాప్రా : సోలీస్ ఐ కేర్ హాస్పిటల్స్ అనుబంధ సంస్థల ఆధ్వర్యం లో ఈ సి ఐ ఎల్ రోడ్స్ లో ఆదివారం ఏసిపి మహేష్, సోలిస్ ఐ హాస్పిటల్ చైర్మన్ నందనంపాటి రామాంజనేయులు కలిసి చలివేంద్రాలు ప్రారంభించారు. ఎండల నుండి ప్రజల దాహార్తిని తీర్చేందుకు మంచినీటితో పాటు మంజ్జిగ గత పదిహేను సంవత్సరాల నుండి ప్రతి ఏటా చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. రాధిక చౌరస్తాలో సోలీస్ ఐ హాస్పిటల్ డైరెక్టర్ భార్గవ తులసీరామ్ కుషాయిగూడ సిఐ భాస్కర్ రెడ్డి మరియు మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు తో కలిసి చలివేంద్రం ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో కుషాయిగూడ ఎస్ఐ సాయిలు, సోలీస్ హాస్పిటల్ డైరెక్టర్ మహేష్, కాసం మహిపాల్ రెడ్డి, కుమారస్వామి, సాయిరెడ్డి, సోలిస్ సిబ్బంది విజేందర్ రెడ్డి చంద్రశేఖర్, విజయలక్ష్మి, గజేంద్ర, మోహన్,లక్ష్మీనీరజ , సుజిత్ , ముకేశ్, సూర్య, శ్రీకాంత్, విక్రమ్, ఆంజనేయులు, కోటి, తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పథకం.. సంతోషాన్నిచ్చింది

**: సన్నబియ్యంతో సహపంక్తి భోజనాలు**

**- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**





చౌటుప్పల్, ప్రజా స్ఫూర్తి : ధనవంతులు తినే సన్న బియ్యాన్ని.. నిరుపేదలకు ఉచితంగా పంపిణీ చేయడం సంతోషాన్నిచ్చిందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయ దేవేందర్ ఇంట్లో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సతీమణి లక్ష్మి తో కలిసి సన్నబియ్యంతో ఆదివారం సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత సన్నబియ్యం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రారంభించిన విషయం విదితమే. ప్రభుత్వ అధిష్టానం నిర్ణయం మేరకు సన్నబియ్యం లబ్ధి దారుల ఇంట్లో ఎమ్మెల్యేలు, మంత్రులు భోజనం చేయాలన్న కార్యక్రమంలో భాగంగా సన్న బియ్యం లబ్ధిదారుడు బోయ దేవేందర్ ఇంట్లో భోజనం చేశానన్నారు. సన్న బియ్యం భోజనం అద్భుతంగా ఉందన్నారు. పేదలకు రెండు పూటలా కడుపునిండా సన్న బియ్యంతో భోజనం పెట్టే పథకం అమోమన్నారు. గత ప్రభుత్వంలో రేషన్ కార్డుదారులకు దొడ్డు బియ్యం పంపిణీ చేసేవారని, తద్వారా దళారులు, మిల్లర్లు బాగుపడేవారని, నిరుపేదలు లబ్ధి పొందలేదున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన ఆలోచించి పేదలకు సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేయడం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల్లోకెల్లా గొప్పదన్నారు. ప్రభుత్వం సన్న బియ్యం పండించేందుకు బోనస్ ఇస్తూ రైతులను ఇంకా ప్రోత్సహించాలని కోరుతున్నానన్నారు. ఎవరు ఎన్ని అపోహలు సృష్టించినా, రానున్న రోజుల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాములోరి ప్రత్యేక పూజలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి



ప్రజాస్ఫూర్తి, కాప్రా : కుషాయిగూడ శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి దేవస్థానం లో సీతారాముల స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు స్వామి వారి కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ, కాంగ్రెస్ నాయకులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఈఓ వీరేశం, సింగిరెడ్డి ధన్ పాల్ రెడ్డి,సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి. లింగంపల్లి రామకృష్ణ ,మేడ్చల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్. చర్లపల్లి డివిజన్ అధ్యక్షుడు సింగి రెడ్డి వెంకటరెడ్డి,గోపాల్ యాదవ్,తాడూరి అనిల్ కుమార్,భద్రగామ నరసింహ, పడమటి మల్లారెడ్డి,శ్యామ్ ముదిరాజ్ , రాకేష్, సిహెచ్ బల్ నరసింహ,మంత్రి లక్ష్మణ్,సాకెట్ గౌడ్, గద్దల క్రాంతి, దూసరి రాజు గౌడ్, బురెల్లి రాఘవేందర్ గౌడ్, కొకుంట్ల ప్రకాష్ రెడ్డి, ప్రణీత్ చారి, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం..

ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్త గూడెం: శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని కొత్తగూడెం పట్టణం రామవరం ఓల్డ్ మార్కెట్ ఏరియాలోని శ్రీ సీతారామ హనుమాన్ శివాలయంలో శ్రీధర్చార్యులు, గిరిధర చార్యులు ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ రామ నవమి వేడుకలను స్థానికులు ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జామున నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి స్వామి వారి కళ్యాణ అనంతరం ఉత్సవ విగ్రహాలను రామవరం లోని వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు.



## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- గంగిడి మనోహర్ రెడ్డి**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మండల వ్యాప్తంగా బిజెపి 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బిజెపి శ్రేణులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని కొయ్యలగూడెం, ఎల్లంబావి, రెడ్డిబావి, పంతంగి తదితర గ్రామాలలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పార్టీ జెండాలను ఎగురవేశారు. నాయకులు, కార్యకర్తలో స్వీట్లు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు కైరంకొండ అశోక్, మునుగోడు నియోజకవర్గ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, చినుకని మల్లేష్ యాదవ్, బాతరాజు సత్యం, బాతరాజు సాయిలు, శాగ చంద్రశేఖర్ రెడ్డి, సప్పిడి లింగారెడ్డి, కంది లక్ష్మారెడ్డి, నామని నరేష్, రాపోలు సోమ శేఖర్, వనం సురేందర్, కైరంకొండ పాండు, అల్మాస్ పేట గౌతమ్, వర్కాల రఘురాం, కర్నాటి విఠల్, జెల్ల పాండు , జెల్ల విజయ్ కుమార్, చిలువేరు రమాశంకర్, గడ్డం విశ్వనాథ్ బాబు, కొయ్యడ స్వామి గౌడ్, ఇమ్మడి ఈశ్వర్, పిస్కే సంజీవ, వర్కాల సాయికుమార్, గుర్రం శ్రీను, వర్కాల చంద్రమౌళి, ఊదరి ప్రసాద్, లవ కుమార్, సుధాకర్, తుకారం, గిరీష్ శ్రీకాంత్, పాలకూర్ల జంగయ్య గౌడ్, దిండు భాస్కర్, శాగ సంజీవరెడ్డి, మార్గం వెంకటేష్, నాటి శివ, తొర్పునూరి దయాకర్, మిర్యాల సంతోష్ కుమార్, కొంగరి వేణు, కంది దాన్ రెడ్డి, సుర్కంటి రవీందర్ రెడ్డి, కంది మల్లారెడ్డి, భాస్కర్ రెడ్డి, కంకల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం



ప్రజాస్ఫూర్తి, కాప్రా : శ్రీరామనవమి పండగ సందర్భంగా కాప్రా, డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ లో తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర నాయకులు రేగళ్ల సతీష్ రెడ్డి పలు కాలనీ లలో శ్రీ సీతారాముల వారి కళ్యాణంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నంగునూరి మహేష్, చిందం బాల్ నరసింహ వంశరాజ్, కొప్పుల కుమార్, ఆనంద్ యాదవ్, సోమనాథ్, విష్ణు, గౌతమ్, సంతోష్, బంక వెంకటేష్, మార్కండేయులు, దుర్గారావు, శ్రీనివాస్, సత్తిబాబు, యాకయ్య, గడ్డం శీను, ఆనంద్ చారి, నాగేశ్వర్ రెడ్డి, పంతులు నరసింహ, పరంధామయ్య చారి, నరసింహ, పవన్, హరీష్, మల్లికార్జున శాస్త్రి, వినీత్ శాస్త్రి పాల్గొన్నారు.

## జేఎన్టీయూ హెచ్ అడ్మిషన్ డైరెక్టర్ గా బాలు నాయక్ కు శుభాకాంక్షలు



కూకట్ పల్లి, (ప్రజాస్ఫూర్తి) : జేఎన్టీయూ హెచ్ అడ్మిషన్ డైరెక్టర్ గా బాలు నాయక్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆదివారం ఆకాంక్ష ఫౌండేషన్ అధ్యక్షులు చిట్నీడి వెంకట రామారావు మార్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బాలు నాయక్ మెకానికల్ ఇంజినీరింగ్ సీనియర్ ప్రొఫెసర్ గా వివిధ హోదాల్లో బాద్యతయుతంగా నిర్వర్తించారన్నారు. మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

# ఈ నెల 8న హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నాని జయప్రదం చేయండి

ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసులపై చేస్తున్న దాడులను ఖండిస్తూ ఈనెల 8న హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నాని జయప్రదం చేయాలని కొత్తగూడెంలో పౌర సంఘాల ఆధ్వర్యంలో న్యూడెమోక్రసీ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఆపరేషన్ కగార్ పేరిట మధ్యభారతంలో ఆదివాసి ప్రజలపై బిజెపి ప్రభుత్వం చేస్తున్న దాడులను బూటకపు ఎన్కౌంటర్లను ఖండించాలని కోరుతూ పౌర హక్కుల సంఘం పౌర సంఘాలు బుద్ధి జీవులు రాజకీయ పార్టీలు ప్రజలు ప్రజా సంఘాలు మేధావులు ఆదివారం చంచుపల్లి సిపిఐ కార్యలయం లో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం పౌర హక్కుల సంఘం(సిఎల్ సి) రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు గద్దం లక్ష్మణ్,నారాయణ రావు,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ అవునూరి మధు లు మాట్లాడుతూ సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 8న హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద జరిగే ప్రజా ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఆదివాసి ప్రజల గురించి మాట్లాడిన వారిపై అర్బన్ నక్సలైట్ల పేరుతో ఊపా కేసులు, పిడి కేసులు, రాజద్రోహం కేసులు ప్రయోగం చేస్తా ఉంది. ప్రజాస్వామ్య హక్కులను కాల రాస్తా ఉంది బిజెపి ప్రభుత్వం తోడుకి రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రంతో చేతులు కలిపి ప్రశ్నించే గొంతుకులని అణిచివేస్తా ఉందన్నారు.



.ఈ బూటకపు హత్యలను ఖండిస్తూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఈనెల 8న ఇందిరాపార్కు వద్ద మహా ప్రజా ధర్నాల నిర్వహిస్తాఉంది దీనికి ప్రజలు ప్రజాస్వామిక వాదులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ఏ డెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరావు, టీపీఎఫ్ రాష్ట్ర కన్వీనర్ వెంచర్ సంజీవరావు పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఉపేందర్ రావు, ఎస్ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చార్వాక బి శ్రీనివాస్, ప్రభాకర్ మోత్కూరి మల్లికార్జునరావు, రామటంకి అశోక్, గీత తదితరులు పాల్గొన్నారు.

## సైదాపూర్ గ్రామంలో శ్రీరామనవమి వేడుకలు



యాదాద్రి భువనగిరి , ప్రజాస్ఫూర్తి : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం సైదాపూర్ గ్రామంలో శ్రీరామ నవమిని పురస్కరించుకుని శ్రీ సీతారాముల కళ్యాణం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామి వారి కృప వల్ల వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండాలని కోరారు. ఆలేరు నియోజకవర్గ,రాష్ట్ర ప్రజలందరూ ఈ ప్రజా ప్రభుత్వంలో సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు.

## యాదగిరిగుట్ట పట్టణంలో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు



యాదాద్రి భువనగిరి, ప్రజాస్ఫూర్తి : యాదగిరిగుట్ట పట్టణంలోని ఐదవ వార్డు అంగడి బజార్ లో ట్రాన్స్ జెండర్ కమ్యూనిటీ వారు శ్రీరామనవమి పండుగ సందర్భంగా నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కుటుంబ సమేతంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ట్రాన్స్ జెండర్ కమ్యూనిటీ కస్తూరి ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవానికి విచ్చేయుచున్న ఎమ్మెల్యే బీర్లు అయిలయ్య కి పువ్వుల వర్షాన్ని కురిపించి ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు

## కమనీయం... రమనీయం రాములోరి కల్యాణం

*** ముస్తాబాద్‌లో అంగరంగ వైభవంగా శ్రీ రామనవమి వేడుకలు**



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: శ్రీ రామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్తాబాద్‌లో రాములోరి కల్యాణం కమనీయం... రమనీయంగా జరిగింది. ముస్తాబాద్ మండల కేంద్రంలోని మంగలగడ్డ వీరాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరామనవమి వేడుకల సందర్భంగా ఆదివారం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా శ్రీ సీతారాముల కల్యాణ వేడుకలను నిర్వహించారు. స్వామివారి కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి వేలాదిగా భక్తజనం తరలివచ్చారు. దీంతో మంగలగడ్డ వీరాంజనేయ స్వామి దేవాలయం కిక్కిరిసిపోయింది. ముస్తాబాద్ పట్టణ కేంద్రంలో కోలాటాలు, ఆట పాటలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఆలయంలో శ్రీ సీతా రామ చంద్ర స్వామి వారికి వేద మంత్రోచ్చారణల నడుమ ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి పలువురు పట్టు వస్త్రాలను సమర్పించారు. అభిజిత్ లగ్నం సుముహూర్తమున శ్రీ స్వామివారి కల్యాణం వేదమంత్రాలు, డప్పుచప్పుల్లు, మంగళవాయిద్యాల నడుమ కన్నుల పండుగగా చేపట్టారు. కల్యాణం అనంతరం పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు స్వామివారి కల్యాణాన్ని తిలకించి, భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. రామనామ స్మరణతో ఆలయం మారుమోగింది. భక్తులకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సదుపాయాలు కల్పించారు. దీంతో కల్యాణం సాఫీగా జరిగింది.

## బొమ్మల రామారంలో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




యాదాద్రి భువనగిరి, ప్రజాస్ఫూర్తి : బొమ్మల రామారం మండలంలో అన్ని గ్రామాలలో భారతీయ జనతా పార్టీ 45 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం జెండా ఆవిష్కరణ చేసి, స్వీట్లు పంచుకొని, బాణాసంచాలు పేల్చి, అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రము ఉద్దేశించి మండల పార్టీ అధ్యక్షులు మాలోతు వినోద్ నాయక్ మాట్లాడుతూ పార్టీ ఏర్పాటు సమయంలో రెండు ఎంపీ సీట్లు ఉండగా ప్రస్తుతం పూర్తిస్థాయిలో అన్ని రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీ విస్తరించిందంటే వాజుపేయ్, అద్వానీ, మురళి మనోహర్ జోషి, డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ లాంటి సీనియర్ నాయకుల త్యాగాల ఫలితమే అంటూ గుర్తు చేసుకున్నారు. భారతదేశంలో ప్రతి బీదవాడి అభివృద్ధి కొరకు పార్టీ అహర్నిశలు కృషి చేస్తుందని ప్రపంచ దేశాలకు భారతదేశం దిక్సూచి అని భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశం అభివృద్ధి పథంలోముందుకు దూసుకు వెళ్తుందని బొమ్మల రామారం మండలం అధ్యక్షుడు మాలోత్ వినోద్ నాయక్ అన్నారు.ఈ కార్యక్రమంలో కన్వినార్ రవిశంకర్ , కిషన్ మోర్చా అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, ఓబీసీ మోర్చా ప్రెసిడెంట్ మహేష్‌గౌడ్,మాజీ మండల అధ్యక్షులు ఆనంద్ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి బీమరి రాజ ,మరియు సినీ నాయకులు ఎల్లా గౌడ్, ప్రవీణ్ రెడ్డి, రాజు, పరమేష్,భాస్కర్ ,సతీష్, మహేష్, సీనియర్ నాయకులు బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.భారీ బైక్ ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. నినాదాలు చేశారు.

## ఘనంగా శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం

ప్రజాస్ఫూర్తి, కాప్రా : శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం సందర్భంగా డా. ఏ . ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డ శ్రీ శివసాయినగర్ శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ ఆలయ ప్రాంగణం లో కుందనపల్లి బాలమణి నరసింహ దంపతుల ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. వరుడు తరుపున కుందనపల్లి బాలమణి నరసింహ, దంపతులు స్వామివారి ఊరేగింపుతో మండపానికి తీసుకొచ్చారు. వధువు తరపున వాలేటి ప్రసన్న కుమారి జనార్ధన్ రావు, దంపతుల తరపున అమ్మవారిని ఊరేగింపుతో మండపం తీసుకొచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ శ్రీరామనవమి జమ్మిగడ్డ ప్రాంతంలోని శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ ఆలయ ప్రాంగణం వద్ద గత ఆరు సంవత్సరాల నుండి శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం జరిపిస్తున్నామని తెలిపారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి అన్న ప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీరామ కళ్యాణ మహోత్సవంలో ముఖ్య అతిథులుగా డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ప్రజ్జురి పావని మణిపాల్ రెడ్డి కాప్రా డివిజన్ మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమం లో



బిఆర్ఎస్ పార్టీ ఏఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షులు కాసం మైపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పెద్దాపురం కుమారస్వామి, రేగళ్ల సతీష్‌రెడ్డి, షేర్ మన్నెమ్మ, అతిధి రాజు, బాలానర్సింహా, మాట్లగిర,చిన్నారావు, ప్రమోద్, కాలనీవాసులు మిలట్రీ సత్యనారాయణ, ముత్యాలమ్మ ఆలయ చైర్మన్ గడ్డం శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ గురు స్వామి, కాలనీ అధ్యక్షులు జానకి రాములు, ప్రధాన కార్యదర్శి, ప్రసాద్, డి.నరసింహ, వెంకట్ రెడ్డి, మహేష్, మొగులయ్య, రామచందర్, రాజు, శ్రీనివాస్, జోగారావు, సుబ్బారావు, నాగేశ్వర్ రెడ్డి, ప్రకాష్, రాంబాబు, పాపరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

యాదాద్రి భువనగిరి , ప్రజాస్ఫూర్తి :భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భవ దినోత్సవం పురస్కరించుకొని ఆది వారం మండలంలోని టంగుటూరు కొలనుపాక గ్రామంలో పార్టీ జెండాను బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమారస్వామి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 45 సంవత్సరాలుగా బిజెపి పార్టీ పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని అన్నారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోది పేద ప్రజల కోసం దేశంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని తెలిపారు. ఆచరణ సాధ్యం కానీ హామీలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి బిజెపి పార్టీ తోనె సాధ్యమవుతుందని రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.



కాంగ్రెస్ కు ప్రత్యామ్నామం బిజెపి పార్టీ అని ప్రజలు విశ్వసిస్తున్నారని ఆయన తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుల పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మొర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి కామిటికారి కృష్ణ, జిల్లా కౌన్సిల్ నెంబర్ బోగ శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి అంకిరెడ్డి శ్రీనివాస్, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి , బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి తెరల శంకర్, మండల ఉపాధ్యక్షుడు మాసాపేట రాజు, నాయకులు అంకం రాజు, మిట్టపల్లి భాస్కర్, తెరల నరసింహులు ,వడ్డేపల్లి కిషన్ ,ఆవునూరి సాయినాథ్, సందీప్ ముదిగొండ,సత్యనారాయణ జూకంటి రవి, చింతకింది నాగరాజు, కట్ట అమరేందర్ రెడ్డి, శ్యామల శ్రీకాంత్ ,సిహెచ్ అనిల్ ఎలగందుల నాగరాజు, గౌతమ్, ఋషి నీల అభిలాష్ జూకంటి స్వామి చొప్పరి శేఖర్ కిషోర్ దూడల నాగేష్ జన్నెమైపాల్ దూడల ఎలేందర్ దూడల క్రాంతి భరత్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకులకు ముస్తాబాద్ విద్యార్థి ఎంపిక



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: ముస్తాబాద్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు మండల కేంద్రానికి చెందిన మాదూరి రిషి ఎంపికయ్యాడు. అంబేద్కర్ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మాదూరి రిషి విద్యను అభ్యసిస్తూ ముస్తాబాద్ గురుకుల పాఠశాలలో 5వ తరగతికి ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్, ఉపాధ్యాయులు బాదవేణి అంజా గౌడ్, ఎస్. నిరోష, ఎపిపి కమిటీ చైర్ పర్సన్ సుమలత, మాజీ విద్యా కమిటీ చైర్మన్ కె.చంద్రశేఖర్‌లు విద్యార్థి అభినందించారు.

## సంస్కృతి, సంప్రదాయాలను కొనసాగిద్దాం

*** కొత్తగూడెం శాసనసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: అన్ని పండుగలు కలిసికట్టుగా జరుపుకొని మతసామరస్యాన్ని చాటడంతోపాటు భారతీయ సంస్కృతిని, సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు సూచించారు. శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా ఆదివారం చుంచుపల్లి మండల పరిధిలోని విద్యానగర్లో జరిగిన సీతారాముల కళ్యాణ వేడుకల్లో పాల్గొని భక్తులు శుభాకాంక్షలు తెలిపారు. ఉత్సవ కమిటీలు ఏర్పాటు చేసిన పానకం పంపిణి, మహా అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ నవమి ఉత్సవాలు ధనిక, పేద, కుల వర్ణ తారతమ్యంలేకుండా ప్రజలనందరని ఏకం చేశాయని ఈ సంప్రదాయాన్ని కొనసాగించి శాంతియుత సమాజాన్ని నిర్మించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, నాయకులు వాసిరెడ్డి మురళి, చందర్ రావు తదితరులు పాల్గొన్నారు

## హెలికాప్టర్ ద్వారా శ్రీరామ నవమి వేడుకలకు హాజరైన ముఖ్యమంత్రి





ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి భద్రాచలంలో జరిగే శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణంనకు ప్రభుత్వం తరఫున పట్టి వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు అందజేయడానికి తన కుటుంబ సభ్యులతో వచ్చి స్వామివారి కల్యాణంలో పాల్గొన్నారు. ఆదివారం నాడు సారపాక లోని బిపిఎల్ గ్రౌండ్లో ఏర్పాటుచేసిన హెలిపాడు దగ్గర హెలికాప్టర్ ద్వారా శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణానికి వచ్చిన ముఖ్యమంత్రివర్యులకు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లా శాసనసభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. అక్కడనుండి రోడ్డు మార్గం ద్వారా శ్రీ సీతారామచంద్రస్వామి వారి దర్శనం చేసుకొని మిథిలా స్టేడియంలో స్వామి వారి కళ్యాణాన్ని తిలకించి, సారపాక లోని తాళగుమ్మూరులోని బూరం శ్రీనివాసరావు గృహములో రేషన్ షాపు ద్వారా సరఫరా చేసిన సన్నబియ్యంతో తయారుచేసిన వంటకాలను ఆరగించి, రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగినేని శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఘనంగా వీడ్కోలు పలకడంతో బిపిఎల్ హెలిప్యాడ్ గ్రౌండ్ నుండి హెలి క్యాప్టర్ ద్వారా హైదరాబాదుకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ , ఇతర శాఖల అధికారులు పోలీస్ సిబ్బంది, ఇంటిలిజెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భారత్‌ను విశ్వ గురువుగా నిలబెట్టడమే లక్ష్యంగా పని చేస్తున్న బిజెపి

* బిజెపి మండల అధ్యక్షుడు మెరుగు అంజా గౌడ్
* ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: దేశ హితం కోసం పని చేస్తూ భారత్‌ను విశ్వ గురువుగా నిలబెట్టడమే లక్ష్యంగా బిజెపి పని చేస్తుందని బిజెపి మండల అధ్యక్షుడు మెరుగు అంజా గౌడ్ అన్నారు. బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ముస్తాబాద్ మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడు మెరుగు అంజా గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కేవలం 2 ఎంపీ సీట్లతో ప్రారంభమై నేడు అజేయ శక్తిగా ఎదిగి ప్రపంచానికి దిశ నిర్దేశనం చేస్తూ ప్రపంచంలో అతి పెద్ద రాజకీయ పార్టీగా అవతరించిందని, గత 11సంవత్సరాల నుంచి ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో అధికారంలో ఉంటూ ప్రజల ఆర్థిక పరిపూష్టి ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. ప్రధాని నరేందర్ మోడీ ఆలోచన విధానంతో నేడు కరోనా సమయంలో ఆపదలో దేశాన్ని రక్షించినా మహానేత అని, మేకిన్ ఇండియాతో అనేక మంది యువ పారిశ్రామిక వేత్తలను తయారు చేసిన ఘనత నరేంద్ర మోడీదేనని, దేశంలో జాతీయ రహదారుల విస్తరణతో ఆర్థిక అభివఅద్ధి దిశగా పరుగులు పెట్టిస్తున్నారని, విప్లవత్మాక సంస్కరణలతో జిడిపి రేటును పెంచారని, స్వతంత్రం వచ్చిన దగ్గర నుండి జటిలా సమస్య అయినా కాశ్మీర్ 370 ఆర్టికల్‌ని తన



రాజకీయ చతురతతో పరిష్కరించారని, నిన్నటికి నిన్న వక్ఫ్ బిల్లుని పార్లమెంట్‌లో ఆమోదింపచేసి అందరి మన్నలను బిజెపి నాయకత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వానిదేనని, వాజపేయ్, అద్వానీ లాంటి మహా నాయకుల మార్గదర్శనంలో కార్యకర్తల నిబద్ధదతో పనిచేస్తున్న ఏకైక పార్టీ బిజెపి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి సంతోష్ రెడ్డి , అసెంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు బాద నరేష్, సౌళ్ళ క్రాంతి, ఆవిర్భావ దినోత్సవం కమిటీ మండల కన్వీనర్ శ్రీనివాస రావు, పాక్స్ డైరెక్టర్ ఏళ్ల గిరిధర్ రెడ్డి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు చిగురు వెంకన్న, మండల ఉపాధ్యక్షుడు ఎదునూరు గోపి, మీసా శంకర్, కోల కృష్ణ, కమిటీకారి పద్మ, శ్రావణ్, గణేష్, భగత్ తదితరులు పాల్గొన్నారు.

## దేవలమ్మ నాగారంలో వైభవోపేతంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం







చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామములో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా దేవాలయ కమిటీ ఉత్సవ కమిటీ బాల భక్త సమాజం గ్రామ పెద్దల భక్తుల సమక్షంలో నిర్వహించడం జరిగింది వేద పండితులు భాస్కరాయని శ్రీనివాస శర్మ మాట్లాడుతూ శ్రీరాముని జీవిత విధానం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయం. రామాయణం కేవలం ఒక ఇతిహాస కథ కాదని,అది జీవన సారాంశాన్ని, కుటుంబ వ్యవస్థ విలువలను ప్రతిబింబించే మహాకావ్యం అని అన్నారు అంతకుముందు ఎదుర్కొల్ల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో కన్నులపండువగా జరిగింది. ఈ మహోత్సవం సందర్భంగా దేవాలయ ప్రాంగణం అందంగా అలంకరించబడింది. అభిజిత్ లగ్నంలో జరిగిన ఈ కళ్యాణ ఘట్టం లో జీలకర్ర బెల్లం తలపై పెడుతూ, సంప్రదాయాలను పాటిస్తూ వేడుక సాగింది. దేవాలయ కమిటీ చైర్మన్ దాచేపల్లి మనోహర్ మాట్లాడుతూ కళ్యాణ మహోత్సవం సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవాలయ కమిటీ వారు అన్ని ఏర్పాట్లు చేశారని అన్నారు. ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై, కళ్యాణోత్సవాన్ని విజయవంతం చేశారు. కళ్యాణ మహోత్సవ కార్యక్రమం అనంతరం అన్న ప్రసాదాలు భక్తులకు అందజేశారు అదేవిధంగా సోమవారం రోజున 8గంటలకు హనుమత్ సేవా సాయంత్రం 6గంటలకు మహా ప్రసాదం పూజా కార్యక్రమం, రాత్రి 7గంటలకు పొన్నసేవ, అనంతరం ప్రసాద వితరణ రాత్రి 8గంటలకు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. అదేవిధంగా సోమవారం రోజున ఉదయం తెల్లవారుజామున 3 గంటలకు రంగా హోమము దిష్టి కుంభము రథోత్సవము చిరుతల కోలాటం నిర్వహించబడును తెలియజేశారు. ఉదయం చక్రస్నానం, వసంతోత్సవములు అనంతరం స్వామివారి మహానివేదన హారతి నిర్వహించారు. స్వామి వారి తీర్థప్రసాదాలు భక్తులు స్వీకరించారు. ఈ యొక్క కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క స్వామివారి రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న స్వామి వారి కృపకు పాత్రులు కావాల్సిందిగా దేవాలయం కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ గౌరవ అధ్యక్షులు సురుగు శ్రీనివాస్ గౌడ్, జక్క యాదిరెడ్డి, గౌరవ సలహాదారులు రాసాల జంగయ్య, పన్నాల రాజు రెడ్డి, ఉత్సవ కమిటీ అధ్యక్షులు బొడిగ మల్లేష్ గౌడ్, ఆదిమూలం శ్రీనివాస్, అధ్యక్షుడు సుర్కంటి అనుప్ రెడ్డి, బొమ్మ రాములు, రావుల శ్రీశైలం, బొమ్మ లింగస్వామి, డబ్బికార్ జ్ఞానేశ్వర్,వినుకొండ ఉపేంద్ర చారి, వరకాంతం పద్మారెడ్డి, పినింటి నవీన్ రెడ్డి, దోనూరు వెంకటరామిరెడ్డి, అత్తాపురం రాజిరెడ్డి, రాచకొండ అజయ్ కుమార్ చారి, బాల భక్త సమాజం గౌరవ అధ్యక్షుడు ఓరుగంటి ధనరాజ్ గౌడ్, వినుకొండ నరసింహ చారి, బాల భక్త సమాజం అధ్యక్షుడు పులిగిల్ల బాబు చారి, సోమ శ్రీను, జక్క రంగారెడ్డి, మెరుగు సాయి కుమార్ యాదవ్, డబ్బికార్ శ్రీకాంత్, బొమ్మ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## బిసిలను మోసం చేస్తూ ఓట్లు దండుకునే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం

- జాతీయ బిసి సంక్షేమ సంఘం యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి

ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్:బిసిలను మోసం చేస్తూ రిజర్వేషన్ విషయంలో కాలయాపన చేసి బిసి ఓట్లు దండుకునే ప్రయత్నంలా కాంగ్రెస్ ప్రభుత్వ వ్యవహారం ఉందని జాతీయ బిసి సంక్షేమ సంఘం యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి అన్నారు. ముస్తాబాద్ మండల కేంద్రంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందిన తర్వాత వెంటనే గవర్నర్ ఆమోదం పొందాలని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం జీవో కూడా విడుదల చేయాలని, ఆ తర్వాత దీని సమగ్ర నివేదిక కేంద్రానికి పంపాలని, కానీ రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రక్రియను చేపట్టకుండానే ఢిల్లీలో కార్యక్రమం చేపట్టిందని, అందులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీకి చెందిన కొంతమంది ఎమ్మెల్యేలు, నాయకులు పాల్గొని ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్లు పెట్టాలంటున్నారని, తెలంగాణ గవర్నర్



ఆమోదం పొందని బీసీ బిల్లుకు డిల్లీకి ఎందుకు వెళ్లారని, ఆ బిల్లు పార్లమెంట్‌లో ఎలా ఆమోదం పొందుతుందని ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్ బిల్లు అమలు చేయడంలో భిన్నభిప్రాయాలు ఉన్నందున ప్రభుత్వంలో ఉన్నటు బీసీ నాయకత్వం సీఎం రేవంత్ రెడ్డి, బీసీ సంఘాల నాయకులతో, న్యాయ నిపుణులతో చర్చించి ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎందుకంటే ఇందులో రెండు బిల్లులు ఉన్నందున ఒక బిల్లుకు స్థానిక సంస్థలలో రిజర్వేషన్ల శాతం నిర్ణయించే అధికారం రాజ్యాంగంలోని 246 డి 6 ప్రకారం రాష్ట్రానికి ఇచ్చారని, జనాభా లెక్కలు అసెంబ్లీలో బిల్లు ఉన్నది కాబట్టి దీనిని వెంటనే అమలు చేయవచ్చని, ఇంకా విద్యా, ఉద్యోగ రిజర్వేషన్ల విషయంలో రాజ్యాంగ సవరణ చేసే అవకాశం కూడా ఉండవచ్చని, గతంలో తమిళనాడులో రిజర్వేషన్లు పెంచినప్పుడు బిల్లులు పాస్ చేయడానికి చట్టాలు చేసినప్పుడు మొదట జీవోలు జారీ చేసి ఉద్యోగాలు భర్తీ చేశారని తెలిపారు. తర్వాత కొందరు కోర్టుకు పోయినప్పుడు సుప్రీంకోర్టు రిజర్వేషన్లు కొట్టివేస్తే అప్పుడు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తెచ్చి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చి సవరణ చేసిందని, తమిళనాడు ప్రభుత్వాలు గతంలో అనుసరించిన విధాన ప్రక్రియను నిపుణులతో చర్చించి అవసరమైతే ఆ విధానాన్ని పాటించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ బిల్లును కేంద్రానికి పంపి చేతులు దులుపుకున్నట్టు కాకుండా ఆ ప్రక్రియ పూర్తిగా జరిగే విధంగా చూడాలని, ఇందుకోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా సహకరించాలని అన్నారు. ఈ సమావేశంలో బీసీ నాయకులు కంచం నర్సింలు, విశ్వనాథం, అనిల్, మల్లెపూల సాయికృష్ణ, మేర నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులను ఖండించండి

దమ్మపేట, ప్రజాస్ఫూర్తి : ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేని ప్రభుత్వాలు, ప్రశ్నించే వారిని అరెస్ట్ చేయడం దుర్మార్గమని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ అడుగుజాడల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నడుస్తుందని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రశ్నించే వారిని అరెస్టు చేస్తుందని, అక్రమ అరెస్టులను ఖండించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము ఈ సందర్భంగా అరెస్టులను ఖండించారు కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఖండించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలోకాంగ్రెస్ పార్టీ ప్రజలకు



ఇచ్చిన 6 గ్యారంటీలతో పాటు ఏడవ గ్యారెంటీగా ప్రజాస్వామిక హక్కులను కాపాడుతామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తుందని విమర్శించారు. ముఖ్యమంత్రి భద్రాచలం వస్తున్నారు అనే కారణంతో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కమిటీ నాయకులు,రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కెచ్చల రంగారెడ్డి మరియు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్ మధుసూదన్ రెడ్డిని ముందస్తు అరెస్టులు చేయడం దుర్మార్గం అన్నారు. ఎన్నికల సమయంలో ఆచరణ సాధ్యం కాని హామీలను ఇవ్వడం, అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను విస్మరించడం, ఇచ్చిన హామీలను అమల ను అమలు చేయాలని ప్రశ్నించే వారిని అరెస్టు చేయడం, నిర్బంధాలు ప్రయోగించడం ఈ పాలక ప్రభుత్వాలకు అలవాటుగా మారిందన్నారు. నిన్ను నిర్బంధాలు ఎన్ని అరెస్టు చేసిన ఇచ్చిన హామీలు ను అమలు అయ్యేంతవరకు పోరాడుతామని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి భద్రాచలం వస్తున్న సందర్భంగా జిల్లాలో నెలకొని ఉన్న సమస్యలపై స్పందించాలని వారి సందర్భంగా డిమాండ్ చేశారు.

## ఘనంగా కెటిఆర్ కాలనీలో సీతారాముల కళ్యాణ మహోత్సవం

కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి)::శ్రీరామనవమి సందర్భంగా నిజాంపేట్ మున్సిపాలిటీ కెటిఆర్ కాలనీలో సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం కూన శ్రీశైలం గౌడ్ శ్రీరాములవారికి ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు వడ్డించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ దేశం నలు మూలల ప్రజలు భక్తిశ్రద్ధలతో శ్రీరాముడిని కొలిచే పవిత్రమైన పర్వదినం శ్రీరామనవమి అన్నారు. సీతారాముల ఆశీస్సులతో, చల్లని దీవెనలతో తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని



కోరారు..ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మాజీ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మహిళ అధ్యక్షురాలు కడియాల ఇందిరా, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, శంకర్ యాదవ్, నాని, సురేందర్, కోలన్ మహిపాల్ రెడ్డి,యువకిరణ్ రెడ్డి,నాగిరెడ్డి, శ్రీకాంత్,మధుసూదన్, సుధీర్ రెడ్డి, అశోక్ ప్రసాద్, రవికుమార్, రామకృష్ణ, శరత్, మహేందర్ రెడ్డి, యశ్వంత్ రెడ్డి లతో పాటు కాలనీ వాసులు, భక్తులు పాల్గొన్నారు..

## ఘనంగా శ్రీ రామ నవమి పర్వదిన వేడుకలు

జగద్గిరిగుట్ట , ప్రజాస్ఫూర్తి : శ్రీ రామ నవమి పర్వదినం సందర్భంగా ఆదివారం గాజులరామారం సర్కిల్ పరిధిలోని కూన మహాలక్ష్మి నగర్ , జగద్గిరి నగర్ , రాజీవ్ గృహకల్ప కాలనీ, గాజుల రామారం లో శ్రీ రామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బీజేపీ కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ జె.కె.శేఖర్ యాదవ్ కుమారుడు యువ నాయకుడు జెల్ల అర్థిక్ యాదవ్ పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# జగద్గిరిగుట్టలో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు





జగద్గిరిగుట్ట, (ప్రజాస్ఫూర్తి) : శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి మగ్దుం నగర్ లోని శ్రీ శివ సీతారామాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో సీతారాముల కళ్యాణోత్సవ వేడుకలకు ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కొలుకుల సత్యనారాయణ,బొడ్డు ఉమామహేశ్వరరావు,నారా నరేందర్,వెంకట రెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.అనంతరం స్థానిక శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో బచ్చు మౌనిక,బి. ఆంజనేయులు ఆధ్వర్యంలో రూపొందించిన "రామకోటి"పుస్తకాలను జగద్గిరిగుట్ట ఎస్సై శంకర్ తో కలిసి బిఆర్ఎస్ యూత్ నాయకులు కొలుకుల జైహింద్ అందజేశారు. ఈసందర్భంగా జైహింద్ మాట్లాడుతూ వేసవికాలంలో చిన్నారులలో దైవభక్తిని పెంపొందించడానికి శివాజీ యూత్ అసోసియేషన్ చేసిన ప్రయత్నాన్ని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ సభ్యులు శివకుమార్ గన్నారం, సతీష్ షిండే, ఆంజనేయులు గుప్తా, బాచు మౌనిక, వీరేష్, శ్రీ సాయిలు, యశ్వంత్, కూర రాజు తదితరులు పాల్గొన్నారు. శ్రీరామనవమి పర్వదినం జగద్గిరినగర్ ప్రాంతంలో స్థానిక బస్తి వాసులు ఏర్పాటుచేసిన సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలకు కార్పొరేటర్ కొలుకుల జగన్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకొని గాంధీనగర్ లో గల శ్రీ రామ లింగేశ్వర స్వామి,శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో నిర్వాహకులు ఏర్పాటు చేసిన కళ్యాణోత్సవ వేడుకలు కన్నుల పండువగా జరిగాయి.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రెయిన్బో విస్టా గేటెడ్ కమ్యూనిటీలో ఘనంగా శ్రీరాముడి కళ్యాణ మహోత్సవం



కూకట్ పల్లి, (ప్రజాస్ఫూర్తి) : శ్రీరామనవమి సందర్భంగా కూకట్ పల్లి రెయిన్బో విస్టా గేటెడ్ కమ్యూనిటీలో శ్రీరాముడి కళ్యాణ మహోత్సవం వైభవపేతంగా జరిగింది. ఈ సందర్భంగా గేటెడ్ కమ్యూనిటీ లో ఉన్నటువంటి ప్రజలందరూ ఒక్కచోట చేరి లక్ష్మణ సమేత సీతారామస్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలను ప్రజలకు పంపిణీ చేశారు. కూకట్ పల్లిలో ఎక్కువ శాతం గేటెడ్ కమ్యూనిటీ పరంగా అంగరంగ వైభవంగా అన్ని పండుగలను ఒక్కతాటిపైకి వచ్చి జరుపుకుంటామని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తండ్రి మాటను జవదాటకుండా పితృ వాక్య పరిపాలన ముఖ్యమని పాటించిన గొప్ప ధర్మవత వాది శ్రీరామచంద్రుడు అని వారు తెలిపారు. ధర్మం ఎక్కడ ఉంటే అక్కడ శ్రీరాములు కొలువై ఉంటారని వారు తెలియజేశారు

## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



కూకట్ పల్లి, (ప్రజాస్ఫూర్తి) : శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని కేపి.హెచ్.బి కాలనీ ఇండస్ వన్ సిటీ లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు , లక్ష్మణ సమేత సీత రామ కళ్యాణం ఘనంగా జరిగింది. తెల్లవారుజామున సీతారాములవారికి మంగళ స్నానాలు నిర్వహించి అనంతరం శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం భక్తి గీతాలతో కల్యాణ వేడుకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గేటెడ్ కమ్యూనిటీలో ఉన్న ప్రతి ఒక్కరు పాల్గొని రాములవారి కల్యాణాన్ని తిలకించారు. అనంతరం ఏర్పాటు చేసిన సహపంక్తి భోజనాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కమ్యూనిటీలో కుల మతాలకు అతీతంగా ప్రతి పండుగను అందరం కలిసికట్టుగా నిర్ణయిస్తున్నామని వారు తెలిపారు. శ్రీరామచంద్రుడు అంటేనే ధర్మానికి ప్రతి కానీ ఎంత క్లిష్ట పరిస్థితుల్లో అయినా ధర్మాన్ని పాటిస్తే అది మనల్ని కాపాడుతుంది అని నమ్మకంతో నేటికీ ప్రజలందరూ ముందుకు వెళ్తున్నారని వారు తెలిపారు. శ్రీరామచంద్రుడి ఆశీస్సులు కృప ప్రతి ఒక్కరి పైన ఉండాలని వారు ఆకాంక్షించారు.

## శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో శ్రీరామ నవమి వేడుకలు

కూకట్ పల్లి, (ప్రజాస్ఫూర్తి ) : శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా కూకట్ పల్లి గ్రామంలో గల శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణ మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు , కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు, ఏసిపి శ్రీనివాసరావు ,చైర్మన్ తులసి రావు లు పాల్గొన్నారు.





## మహనీయుల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలి

జగద్గిరిగుట్ట, (ప్రజాస్ఫూర్తి) : ఈనెల ఏప్రిల్ 11,14 వ తేదీలలో జగద్గిరిగుట్ట ప్రాంతంలో మహనీయులు మహాత్మా జ్యోతిబాపూలే,బాబాసాహెబ్ అంబేద్కర్ ల జయంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని బీసీ హక్కుల సాధన సమితి,దళిత హక్కుల పోరాట సమితి సంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు. ఆదివారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిది శ్రీనివాస్ నగర్ లోని ఈ సేవ కేంద్రం వద్ద గల కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. పూలే అంబేద్కర్ ల జయంతు లను పార్టీలకతీతంగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేవలం విగ్రహాలకు దండలు మాత్రమే కాకుండా ప్రజలకు మహనీయుల చరిత్రను తెలియజేసేటట్టు వాడవాడల కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి నాయకులు ఈ.ఉమామహేష్,ఆకుబత్తిని ప్రవీణ్,కృష్ణ,సదానంద్,వి.హరినాథ్ రావు, శ్రీనివాస్,దళిత హక్కుల పోరాట సమితి నాయకులు వెంకటేష్,బాబు,జంబు తదితరులు పాల్గొన్నారు.

## సమస్త లోకానికి శ్రీరాముడే ప్రేరణ

*** బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు**



కూకట్ పల్లి, (ప్రజాస్ఫూర్తి ) : సమస్త లోకానికి శ్రీరాముడే ప్రేరణ అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పేర్కొన్నారు. శ్రీ రామనవమి పురస్కరించుకుని కూకట్ పల్లి నియోజకవర్గంలోని పలు దేవాలయాలలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయా ప్రాంతాల్లో జరిగిన అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ పితృవాక్య పరిపాలకుడిగా, రామరాజ్య స్థాపకుడిగా, ఆదర్శ పాలకుడిగా ప్రజల్లో మన్ననలు పొందిన శ్రీరాముడు ప్రతి ఒక్కరికి ఆదర్శ ప్రాయుడని తెలిపారు. పితృ వాక్య పరిపాలకుడైన శ్రీ రాముని జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. శ్రీరామ నవమి సందర్భంగా ప్రజలందరి జీవితాలలో సుఖసంతోషాల తో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు.

# డిజైనింగ్ కెరీర్.. డీసెంట్ ఫ్యూచర్

**పది తర్వాత ఏం చదవాలని ఆలోచిస్తున్నారా? ఆసక్తి, సామర్థ్యం, అవకాశాల గురించి ఆలోచించండి. బొమ్మలు వేయడం, క్రాఫ్ట్స్ వంటి వాటి పై ఆసక్తి ఉన్నవారు డిజైన్ కెరీర్ వైపు దృష్టి పెడుతున్నారు. అగ్గిపెట్టెలో పట్టే సిరిసిల్ల చీర గురించి విన్నప్పుడు అది సాధ్యమా అనిపిస్తుంది. ఫలక్‌నుమా ప్యాలెస్ వంటివి చూసినప్పుడు అక్కడి ఇంటీరియర్స్ ఎంతో బాగున్నాయని అనిపిస్తాయి. ఈ జనరేషన్ ఉపయోగించే ఆర్టిఫీషియల్ జెవెలరీ, షూస్, బ్యాగ్స్ వంటివి చూస్తూనే ఉన్నాం. మొఘల్ గార్డెన్స్, బృందావన్ గార్డెన్స్ లాంటివి చూడటానికి రెండు కళ్లు చాలవు. ఒక డిజైనర్ ఆలోచనకు, అతని సృజనాత్మకత తోడైతే అబ్బురపరిచే ఎన్నో అందాలు ఆవిష్కృతమవుతాయి. ఒక సాధారణ వస్తువుకి సృజనాత్మకతను జోడించి ప్రాణం పోస్తే అది మనల్ని ఆకట్టుకోవాల్సిందే. ఇలా డిజైన్ రంగంలో ఇంకా ఎన్నో అవకాశాలున్నాయి. డిజైన్ రంగంలో నెగ్గుకు రావాలంటే కావలసిన సామర్థ్యాల గురించి తెలుసుకుందాం.**



### క్రియేటివిటీ ఉండాలి

- డిజైనింగ్ చేసే స్టూడెంట్స్‌కి ఎంతో ఓపిక ఉండాలి. నచ్చిన డిజైన్, ఫినిష్, కలర్ కాంబినేషన్ వచ్చే వరకు ప్రయత్నించాలి. చూస్తూ బొమ్మలు వేసేవారు ఎక్కువగా ఉంటారు. కానీ చూడకుండా ఒక ఊహకు రూపాన్ని ఇవ్వగలగాలి. చుట్టూ ఉన్న పరిసరాలను క్షుణ్ణంగా గమనించగలగాలి. క్రియేటివ్‌గా ఆలోచించాలి.
- డిజైన్ కోర్సుల్లో బ్యాచిలర్ ఆఫ్ డిజైన్, బ్యాచిలర్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ వంటి డిగ్రీలుంటాయి. ఈ రంగంలో ఎన్నో అవకాశాలున్నాయి.

### ఉపాధి అవకాశాలు

- డిజైనర్లు, దేశీయ రిటైల్, తయారీ సంస్థలు, బహుళజాతి రిటైల్ సంస్థలు మీడియా/ అడ్వర్టైజింగ్/ పబ్లికేషన్ హౌసెస్, ఎన్జీఓలు, ఎగుమతి సంస్థలు, హౌసింగ్ రంగం, బిజినెస్ కన్సల్టెన్సీలు, స్టార్టప్స్ డిజైన్ గ్రాడ్యుయేట్స్‌కి ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నాయి.

### ఫ్యాషన్ డిజైనర్

- **టెక్స్‌టైల్, అప్పారెల్:** అయోధ్య రాముడికి సిరిసిల్ల చీర, సంబల్పూర్ చీర అని వార్తల్లో చూసే ఉంటారు. అలాగే ఇంటర్నేషనల్ ఫ్యాషన్ వీక్ గురించి కూడా వినే ఉంటారు. సినిమాల్లో కాస్ట్యూమ్ డిజైనర్ అని పేర్లు గమనించే ఉంటారు.
- టెక్స్‌టైల్ ఒక బేసిక్ నీడ్. సుమారు 35 మిలియన్ జనాభాకు ఇది ఉపాధి కల్పిస్తుంది. కాబట్టి ఎకానమీలో ఈ రంగానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. టెక్స్‌టైల్, అప్పారెల్ ఇండస్ట్రీలో అవకాశాలు చాలా ఉన్నాయి. అరవింద్ మిల్స్, గో కలర్స్, ఫ్యాబ్ వరల్డ్ రేమండ్ వర్ధమాన్ టెక్స్‌టైల్ వంటివి ఎన్నో ప్రఖ్యాత కంపెనీలో డిజైనర్‌గా అవకాశం పొందవచ్చు. ఫ్యాషన్ డిజైన్, అప్పారెల్ డిజైన్, నిట్‌వేర్ డిజైన్ వంటి కోర్సులు చేయవచ్చు.

### యాక్సెసరీస్ డిజైనర్

- ఒకప్పుడు వస్త్రాలపైనే దృష్టి ఉండేది. ఇప్పుడు వాటి మ్యాచింగ్ యాక్సెసరీస్‌కు డిమాండ్ పెరిగింది.
- బ్యాగ్స్, బెల్ట్, నగలు, ఫుట్‌వేర్, లగ్జరీ ఉత్పత్తులు, వెండి సామగ్రి, విలువైన లోహాన్ని ఉపయోగించి తయారు చేసే బహుమతులు, ఇతర వస్తువుల్లో కూడా ఫ్యాషన్ ఉంటుంది. పాదరక్షల తయారీ పట్ల ఆసక్తి ఉన్నవారు అడిడాస్, బాటా వంటి కంపెనీలో అవకాశాలు పొందవచ్చు. నైకా, రిలయన్స్ రిటైల్ ఫ్యాషన్ స్టోర్, స్వరోవ్‌స్కీ ఇతర ఆభరణాలు, రత్నాలు తయారు చేసే సంస్థలో కూడా అవకాశాలు ఉంటాయి.

### కమ్యూనికేషన్ డిజైనర్

- ఎంత మంచి విషయమైనా దాన్ని సరిగ్గా అందరికి అర్థమయ్యేలా చెప్పడం అవసరం.
- యానిమేషన్, వీడియో గ్రాఫిక్స్, స్పెషల్ ఎఫెక్ట్స్‌లో డిగ్రీ ప్రోగ్రామ్‌ల గ్రాడ్యుయేట్లకు భారీ సంఖ్యలో కెరీర్ అవకాశాలు అందుబాటులో ఉన్నాయి. వారు ప్రకటనలు, ప్రచురణ, వెబ్ డిజైన్ లేదా చలన చిత్ర పరిశ్రమలో పనిచేయవచ్చు. మల్టీమీడియా, యూజర్ ఇంటర్ఫేస్ (యూ ఐ), యూజర్ ఎక్స్‌పీరియన్స్ (యూఎక్స్), ఇన్ఫోగ్రాఫిక్స్‌లో అవకాశాలు ఉన్నాయి. రాయడంలో నైపుణ్యం ఉన్నవారు ఫ్యాషన్ జర్నలిస్ట్, కాపీ రైటర్, బ్లాగర్, కాలమిస్ట్, క్రిటిక్ (విమర్శకులు) వంటి అవకాశాలు కలవు. ఫొటోగ్రఫీ లేదా వీడియోగ్రఫీలో కూడా మంచి భవిష్యత్తు ఉంది.

### బ్రాండ్ డిజైనర్

- టీవీ లేదా ఏదైనా వస్తువు కొనాలంటే బ్రాండ్ చూస్తాం. బ్రాండ్ వ్యాల్యూని పెంచడానికి, నిలబెట్టడానికి మంచి ప్రొడక్ట్‌కి బ్రాండ్ మేనేజర్ల అవసరం ఉంది. వీరు బ్రాండ్ కి సంబంధించిన ప్రమోషన్, అడ్వర్టైజింగ్ సృజనాత్మకంగా రూపుదిద్దుతూ డిజిటల్ యాప్స్, వెబ్‌సైట్, డిజిటల్ క్యాంపెయిన్‌కి దోహదపడతారు. గ్రాఫిక్ డిజైన్, గ్రాఫిక్ కమ్యూనికేషన్ డిజైన్, గ్రాఫిక్ బ్రాండింగ్, విజువల్ కమ్యూనికేషన్, బ్రాండ్ డిజైన్ వంటి కోర్సులు చేసిన వారికి ఇలాంటి అవకాశాలు వస్తాయి.

### ఫ్యాషన్ టెక్నాలజీ అవకాశాలు

- ఫ్యాషన్ టెక్నాలజీ చదివినవారికి కంప్యూటర్ ఎయిడెడ్ డిజైన్ (సీఏడీ), గార్మెంట్ నిర్మాణం, మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్, ప్రొడక్షన్ ప్లానింగ్, టెక్నాలజీ మేనేజ్‌మెంట్, కంప్యూటర్ ఇంటిగ్రేటెడ్ మ్యానుఫ్యాక్చరింగ్, రిటైల్ టెక్నాలజీ, వెబ్ బేస్డ్ డేటా మేనేజ్‌మెంట్, లాజిస్టిక్స్ వంటి విభాగాల్లో అవకాశాలున్నాయి.

### ఇంటీరియర్ డిజైనర్

- ఎంత పెద్ద భవనమైనా లేదా చిన్న ఇల్లు అయినా ఎక్కడ ఉండాల్సింది అక్కడ ఉండాలి. ఎన్ని గజాల్లో ఉంది అనే దానితో సంబంధం లేకుండా ఇంటీరియర్ డిజైన్‌కి డిమాండ్ ఉంది.
- ఈ రంగంలో ఎన్నో అవకాశాలున్నాయి. ఉదాహరణకు ఫర్నిచర్ డిజైన్, ఎగ్జిబిషన్ డిజైన్, కిచెన్ డిజైన్, ఆర్కిటెక్ట్, ప్రొడక్ట్ డిజైన్. ఈ వృత్తిలో రాణించాలనుకునే వారికి కలర్, ఫ్యాబ్రిక్, మెటీరియల్ ఏస్థటిక్ సెన్స్ ఉండటం ఎంతో అవసరం. ఇంటీరియర్ డిజైన్, అర్బన్ ప్లానింగ్, ల్యాండ్‌స్కేప్ డిజైన్ వంటి కోర్సులున్నాయి.

### ఇతర అవకాశాలు

- బిజినెస్ అనలిటిక్స్, ఇ-కామర్స్, ఈవెంట్ మేనేజ్‌మెంట్, ఇన్వెంటరీ కంట్రోల్, సేల్స్ మేనేజ్‌మెంట్, స్టోర్ నిర్వహణ వంటి అవకాశాలకు మేనేజ్‌మెంట్ స్కిల్స్ అవసరం. డిజైన్ అండ్ ఇన్నోవేషన్ పట్ల అభిరుచి ఉన్న వారికి వాస్తవికత, సృజనాత్మకతతో పాటు ప్రొడక్ట్ డిజైన్, ఇన్నోవేషన్ డిజైన్, డిజైన్ రీసెర్చ్ వంటి స్కిల్స్ అవసరం. బోధన పట్ల ఆసక్తి ఉన్నవారు అకడమిక్ వైపు కెరీర్‌ని మలుచుకోవచ్చు.

### డిజైన్ పరీక్షలు

- దేశంలో డిజైన్ కోర్సు చదవాలనుకునే వారు రాసే పరీక్షల్లో ప్రముఖమైనవి నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ అండ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ ఎంట్రన్స్ ఎగ్జామ్స్.

### నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ (ఎన్ఐడీ)

- ఎన్ఐడీ (https://nid.edu/) 4 సంవత్సరాల బ్యాచిలర్ ఆఫ్ డిజైన్ ప్రోగ్రాంను ఆఫర్ చేస్తుంది. ఈ ఇన్‌స్టిట్యూట్ క్యాంపస్‌లు అహ్మదాబాద్ (125 సీట్లు), ఆంధ్రప్రదేశ్ (75 సీట్లు), హర్యానా (75 సీట్లు), మధ్య ప్రదేశ్ (75 సీట్లు), అస్సాం (75 సీట్లు)లో ఉన్నాయి. సిరామిక్ అండ్ గ్లాస్ డిజైన్, ఫర్నిచర్ అండ్ ఇంటీరియర్ డిజైన్, ప్రొడక్ట్ డిజైన్, యానిమేషన్ ఫిలిం డిజైన్, ఎగ్జిబిషన్ డిజైన్, ఫిలిం అండ్ వీడియో కమ్యూనికేషన్, గ్రాఫిక్ డిజైన్, టెక్స్‌టైల్ డిజైన్ వంటి కోర్సులున్నాయి.
- ప్రవేశ పరీక్ష రెండు రౌండ్లలో జరుగుతుంది. రౌండ్-1 డీఏటీ (డాట్) ప్రిలిమ్స్, రౌండ్-2 డీఏటీ మెయిన్స్. ఏ స్ట్రీమ్‌లో అయినా 12వ తరగతి ఉత్తీర్ణులైన వారు ఈ పరీక్ష రాయవచ్చు.
- ప్రిలిమ్స్ 100 మార్కులకు 3 గంటల్లో నిర్వహిస్తారు. దీనిలో ఆప్టిట్యూడ్ అండ్ క్రియేటివ్ డ్రాయింగ్ స్కిల్స్‌ని టెస్ట్ చేస్తారు. మెయిన్స్‌లో స్టూడియో టెస్ట్ అంటే ఇచ్చిన మెటీరియల్‌తో మోడల్ మేకింగ్ వంటి టెస్ట్ జరుగుతుంది. ఈ పరీక్ష మొదటి రౌండ్ డిసెంబర్ చివరిలో లేదా జనవరి మొదటి వారంలో నిర్వహిస్తారు. రెండో రౌండ్ ఏప్రిల్ లేదా మే నెలలో ఉంటుంది.

## ఒక తల్లిగా గర్వపడుతున్నా.. భగవంతుడిని అదే కోరుకున్నా : నీతా అంబానీ




**ముంబై:** తన చిన్న కుమారుడు అనంత్ అంబానీ గుజరాత్‌లోని తమ పూర్వీకుల స్వస్థలమైన జామ్‌నగర్ నుంచి శ్రీకృష్ణుడి దివ్యక్షేత్రమైన ద్వారకకు పాదయాత్ర చేయడంపై రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ సతీమణి నీతా అంబానీ సంతోషం వ్యక్తంచేశారు. అనంత్ అంబానీ ఆదివారం ద్వారకకు చేరుకొని శ్రీ కృష్ణుడిని దర్శించుకోవడం ద్వారా తన పాదయాత్రను ముగించారు. అనంతరం శ్రీరామ నవమిని పురస్కరించుకొని తల్లి నీతా అంబానీ, భార్య రాధికా మర్చంట్‌తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాదయాత్రలో తనకు తోడుగా నిలిచిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

ఈ విషయంపై నీతా అంబానీ మాట్లాడుతూ.. తన కుమారుడు పది రోజులపాటు పాదయాత్ర చేసి ద్వారకకు చేరుకోవడంపై సంతోషం వ్యక్తం చేశారు. ఒక తల్లిగా తనకు ఇది గర్వించదగ్గ సందర్భమని వ్యాఖ్యానించారు. అనంత్ అంబానీతోపాటు పాదయాత్రలో పాల్గొన్న యువకులంతా దేశ సంస్కృతిని వ్యాప్తి చేయడానికి కృషి చేస్తున్నారని తెలిపారు. అదేవిధంగా అనంత్‌కు మరింత బలాన్ని, ఆరోగ్యాన్ని ఇవ్వాలని తాను భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు నీతా అంబానీ పేర్కొన్నారు.

అనంత్ అంబానీ జామ్‌నగర్ నుంచి ద్వారకకు 170 కిలోమీటర్ల పాదయాత్రను మార్చి 29న ప్రారంభించారు. రోజుకు 20 కిలోమీటర్ల చొప్పున నడిచారు. ప్రతిరోజు రాత్రి వేళల్లో ఏడు గంటల చొప్పున నడుస్తూ మార్గమధ్యలో ఎదురయ్యే ప్రజలతో మాట్లాడుతూ ముందుకుసాగారు. ఈ యాత్రలో ఎక్కడికక్కడ స్థానికులు సైతం ఆయనకు సంఘీభావంగా నడిచారు. హనుమాన్ చాలిసా, సుందరకాండ, దేవీ స్తోత్రాలను వల్లె వేస్తూ ఈ ఆధ్యాత్మిక పాదయాత్రను అనంత్ ముగించారు.

## వాహనదారులకు గుడ్‌న్యూస్..

### ఎలక్ట్రిక్ కార్ల కొనుగోలుపై రూ.19 లక్షల వరకు సబ్సిడీ!



**న్యూఢిల్లీ:** మీ ఎలక్ట్రిక్ కారుకు కేంద్రం సబ్సిడీలు అందించనుంది. అయితే, ఈ సబ్సిడీ అన్ని కార్లపై అందుబాటులో ఉండదు. ఈ-ట్రక్కులు, బస్సులు వంటి వాహనాలలో మాత్రమే అందుబాటులో ఉంటుంది. ప్రాథమికంగా కార్బన్ ఉద్గారాలను తగ్గించడానికి కేంద్రం ఈ-ట్రక్కులు లేదా ఎలక్ట్రిక్ ట్రక్కులపై అదనపు ప్రాధాన్యత ఇస్తోంది. ఆ విషయంలో ప్రభుత్వం ఒక ప్రత్యేక ప్రాజెక్ట్ కింద కార్ల యజమానులకు 19 లక్షల రూపాయల వరకు సబ్సిడీలను కూడా అందిస్తుంది.

ప్రధానమంత్రి ఎలక్ట్రిక్-డ్రైవ్ వృద్ధి పథకం కింద కేంద్ర ప్రభుత్వం ఈ కొత్త సబ్సిడీ పథకాన్ని ప్రవేశపెట్టింది. దీని ద్వారా దేశవ్యాప్తంగా మూడు చక్రాల ట్రక్కులు, బస్సులు, ప్రజా రవాణాను విద్యుదీకరించడంతో పాటు, ఆ ట్రక్కులు, బస్సుల యజమానులకు ప్రభుత్వం 19 లక్షల రూపాయల వరకు సబ్సిడీని అందిస్తుంది. ఆ సబ్సిడీని అందించడానికి కేంద్రం ఈ ప్రాజెక్టు కింద ఇప్పటికే 500 కోట్ల టాకా కేటాయించింది.

ప్రభుత్వ ఈ చర్య రాబోయే రోజుల్లో పర్యావరణానికి మేలు చేస్తుందని నిపుణులు అంటున్నారు. కాలుష్యం, కార్బన్ డయాక్సైడ్ స్థాయిలు పెరుగుతున్నాయి. ఆకస్మిక వాతావరణ మార్పులు, అధిక వేడి, వర్షం, విపత్తులు, అన్నీ ఈ 'రెడ్ సిగ్నల్' కు సంకేతాలు. ఈ పరిస్థితిలో ఈ ప్రభుత్వ నిర్ణయం ఆచరణాత్మకంగా ముఖ్యమైనది. అంతేకాకుండా, వాణిజ్య పరంగా చూస్తే, ఈ ప్రభుత్వ నిర్ణయం దేశంలోని ప్రముఖ బ్యాటరీతో నడిచే వాహన తయారీ సంస్థలైన టాటా మోటార్స్, అశోక్ లేలాండ్, మహీంద్రాకు ప్రయోజనం చేకూరుస్తుంది.

**ఈ సబ్సిడీని ఎలా అందిస్తారు?**

ఈ సబ్సిడీపై కేంద్రం ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. అయితే, నివేదికల ప్రకారం, కేంద్ర ప్రభుత్వం కారు బ్యాటరీ సామర్థ్యం ఆధారంగా కొనుగోలుదారులకు సబ్సిడీని అందిస్తుంది. ఈ సందర్భంలో రెండు నమూనాలు ప్రతిపాదించింది. వాటిలో ఒకటి కిలోవాట్-అవర్‌కు రూ.5,000 సబ్సిడీని అందిస్తుంది. రెండవ దానికి రూ.7,500 వరకు అందిస్తోంది. అయితే, ఈ కేంద్రం ఏ నమూనాలో పనిచేస్తుందనే దానిపై తుది నిర్ణయం పెండింగ్‌లో ఉంది.

## ఈవీ మార్కెట్‌లో కొత్త కంపెనీ దూకుడు.. ఆ వాహనాలకు యమా క్రేజ్..!




**న్యూఢిల్లీ:** అల్ట్రావైలెట్ కంపెనీ ద్విచక్ర వాహనాలు మంచి టెక్నాలజీతో, పనితీరుతో ఆకట్టుకుంటున్నాయి. ఖాతాదారులకు సేవలు అందించే క్రమంలో ఈ కంపెనీ భువనేశ్వరలో ఈ ఏడాది తన అత్యాధునికి అనుభవ కేంద్రాన్ని ప్రారంభించనుంది. దీనివల్ల భువనేశ్వర్ తో పాటు ఒడిశా పరిసర ప్రాంతాల ప్రజలకు మేలు జరుగుతుంది. కంపెనీ సీఈవో, సహ వ్యవస్థాపకుడు నారాయణ్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రాబోయే నెలల్లో భువనేశ్వర్ కు తమ వినూత్న ఉత్పత్తులు అందజేస్తామన్నారు. దేశమంతటా సాగనున్న తమ ప్రయాణంలో ఇది గణనీయమైన ముందడుగు అన్నారు.

ఈ కంపెనీ విడుదల చేసిన ఎఫ్ 77 మాక్2, ఎఫ్ 77 సూపర్ స్ట్రీట్ ఎలక్ట్రిక్ బైక్ లు ఎంతో ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా యువతకు నచ్చేలా చాలా అద్భుతంగా వీటిని రూపొందించారు. ఇవి కేవలం 2.8 సెకన్లలో సున్నా నుంచి 60 కిలోమీటర్ల వేగం అందుకుంటాయి.. గరిష్టంగా 323 కిలోమీటర్ల రేంజ్ అందిస్తాయి. గంటకు155 కిలోమీటర్ల వేగంతో పరుగులు తీస్తాయి. వీటి ధర సుమారు 3 లక్షలు. డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.అల్ట్రావైలెట్.కామ్ వెబ్ సైట్ లో ప్రీ బుక్కింగ్ చేసుకోవచ్చు. అల్ట్రావైలెట్ కంపెనీ నుంచి ఎలక్ట్రిక్ స్కూటర్ టెస్సెరాక్ట్, ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ షాక్ వేర్ విడుదలయ్యాయి. వీటిలోని టెస్సెరాక్ట్ స్కూటర్ లో సెగ్మెంట్ ఫస్ట్ ఇంటిగ్రేటెడ్ రాడార్, డాష్ క్యామ్ ఏర్పాటు చేశారు. బ్లైండ్ స్పాట్ డిటెక్షన్, లేన్ చేంజ్, ఓవర్ టేకింగ్ అసిస్ట్, కొలిషన్ అలర్ట్ తదితర అధునాతన భద్రతా సాంకేతికతలు ఉన్నాయి. 7 అంగుళాల టచ్ స్క్రీన్ డిస్ ప్లే, ఓఆర్వీఎంలలో కూడిన వివిధ రంగుల ఎల్ఈడీ డిస్ ప్లే అమర్చారు. మంచి రైడింగ్ అనుభవం కోరుకునే వారికి షాక్ వేవ్ మోటార్ సైకిల్ మంచి ఎంపిక. టెస్సరాక్ట్ స్కూటర్ రూ.1.45 లక్షలు, షాక్ వేవ్ రూ.1.75 లక్షలకు అందుబాటులో ఉన్నాయి.

# అర్ధ శతకంతో కదంతొక్కిన గిల్..

### సన్‌రైజర్స్‌కు వరుసగా నాలుగో ఓటమి

**హైదరాబాద్:** ఐపీఎల్ 18వ సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆట మారలేదు. బ్యాటింగ్, బౌలింగ్ వైఫల్యంతో వరుసగా నాలుగో ఓటమి మూటగట్టుకుంది. అచ్చొచ్చిన ఉప్పల్ స్టేడియంలో చెలరేగాల్సింది పోయి ప్రత్యర్థికి దాసోహం అయింది కమిన్స్ సేన. సిరాజ్(4-17) విజృంభణతో టాపార్డర్ కుప్పకూలగా.. నితీశ్ కుమార్ రెడ్డి (31), కెప్టెన్ కమిన్స్(27 నాటౌట్)లు పోరాడి గౌరవ ప్రదమైన స్కోర్ అందించారు. 153 పరుగుల ఛేదనలో 16కే 2 వికెట్లు పడినా శుభ్‌మన్ గిల్(61







నాటౌట్) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో అలరించాడు. ఆల్‌రౌండరష్ వాషింగ్టన్ సుందర్(49) మెరుపు బ్యాటింగ్‌తో జట్టు విజయానికి బాటలు వేశాడు. ఇంప్యాక్ట్ ప్లేయర్ షెర్ఫానే రూథర్‌ఫర్డ్(35 నాటౌట్) లాంఛనం ముగించగా 7 వికెట్ల తేడాతో గెలిచిన గుజరాత్ పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి దూసుకెళ్లింది.

ఐపీఎల్ 18వ సీజన్‌లో రికార్డు బ్రేకర్ సన్‌రైజర్స్ పరాజయాల పరంపర కొనసాగుతోంది. సొంత మైదానంలోనైనా గెలుస్తుందనుకున్న కమిన్స్ సేన.. పేలవ ప్రదర్శనతో గుజరాత్ దూకుడు ముందు తలవంచింది. 153 పరుగుల ఛేదనలో గుజరాత్ ఆదిలో తడబడినా.. నింపాదిగా ఆడుతూ విజయం సొంతం చేసుకుంది. స్వల్ప లక్ష్యాన్ని కాపాడుకునే క్రమంలో సన్‌రైజర్స్ బౌలర్లు పవర్ ప్లేలో అదరగొట్టారు. ఓపెనర్ సాయి సుదర్శన్(5)ను ఔట్ చేసిన షమీ తొలి వికెట్ అందించాడు. ఆ కాసేపటికే జోస్ బట్లర్(0)ను కమిన్స్ డకౌట్‌గా వెనక్కి పంపాడు. అయితే.. 16 పరుగులకే 2 వికెట్లు పడిన వేళ.. వాషింగ్టన్ సుందర్(23) ధాటిగా ఆడాడు. సిమర్‌జిత్ సింగ్ వేసిన 6వ ఓవర్లో వరుసగా రెండు ఫోర్లు బాదిన అతడు.. నాలుగో, ఆరో బంతిని ఫైన్ లెగ్‌లో సిక్సర్‌గా మలిచాడు. దాంతో, గుజరాత్ 6 ఓవర్లకు 48 రన్స్ కొట్టింది.

క్రీజులో పాతుకుపోయిన శుభ్‌మన్ గిల్(61 నాటౌట్), సుందర్ తాపీగా ఆడుతూ కీలక పరుగులు జోడించారు. ఓవర్‌కు ఒక బౌండరీ .. సింగిల్స్, డబుల్స్ తీస్తూ స్కోర్ బోర్డును నడిపించారు. దాంతో, 13వ ఓవర్లో 100కు చేరువైంది గుజరాత్. అర్ధ సెంచరీకి చేరువైన సుందర్.. షమీ బౌలింగ్‌లో కొట్టిన బంతిని అనికేత్ వర్మ డైవింగ్ క్యాచ్ అందుకోవడంతో అతడు పెవిలియన్ చేరాడు. దాంతో, మూడో వికెట్‌కు 90 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. ఇంప్యాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన షెర్ఫానే రూథర్‌ఫోర్డ్(35 నాటౌట్) విధ్వంసక ఇన్నింగ్స్ ఆడాడు. అభిషేక్ శర్మ వేసిన 15వ ఓవర్లో ఆఫ్ సైడ్, లెగ్‌సైడ్.. హ్యాట్రిక్ ఫోర్లు బాదాడు. మరొక ఫోర్‌తో 18 పరుగులు పిండుకున్నాడీ హిట్టర్. అనంతరం జీషన్ బౌలింగ్‌లో గిల్.. రెండు ఫోర్లతో లక్ష్యాన్ని మరింత కరిగించాడు. కమిన్స్ వేసిన 17వ ఓవర్లో సిక్సర్, 4 కొట్టిన రూథర్‌ఫోర్డ్ జట్టుకు 7 వికెట్ల విజయాన్ని అందించాడు.

**నితీశ్, క్లాసెన్ పోరాడగా..**

సొంతమైదానంలో రెచ్చిపోయి ఆడాతారని ఆశించిన అభిమానులను సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటర్లు మళ్లీ నిరాశపరిచారు. వరుసగా నాలుగో మ్యాచ్‌లోనూ నిలకడ లేమిని కొనసాగించింది టాపార్డర్. ఇన్నింగ్స్ ఆరంభంలోనే గుజరాత్ టైటన్స్ పేసర్ మహ్మద్ సిరాజ్(4-17) ఆరెంజ్ ఆర్మీకి పెద్ద షాకిచ్చాడు. ఓపెనర్లు ట్రావిస్ హెడ్(8), అభిషేక్ శర్మ(18)లను పెవిలియన్ పంపాడు.

50 పరుగులకే 3 వికెట్లు పడిన దశలో నితీశ్ కుమార్ రెడ్డి(31), హెన్రిచ్ క్లాసెన్(27)లు 50 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పారు. ఆఖర్లో అనికేత్ వర్మ(18), కెప్టెన్ ప్యాట్ కమిన్స్(22 నాటౌట్) మెరుపులతో జట్టుకు పోరాడగలిగే స్కోర్ అందించారు. వీళ్ల మెరుపులతో నిర్ణీత ఓవర్లలో ఆరెంజ్ ఆర్మీ 8 వికెట్లు కోల్పోయి 152 పరుగులు చేయగలిగింది.

## రిటైర్మెంట్ వార్తలపై స్పందించిన ధోనీ..

### ఇంతకీ లెజెండరీ ప్లేయర్ ఏమన్నాడంటే..?




**చెన్నై:** మహేంద్ర సింగ్ ధోనీ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికి ఆరేళ్లవుతోంది. ప్రస్తుతం ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో మాత్రమే పాల్గొంటూ వస్తున్నాడు. ప్రతీ సీజన్‌కు ముందు ధోనీ రిటైర్మెంట్‌పై భారీగానే చర్చలు సాగుతూ వస్తున్నాయి. ఇటీవల సైతం పెద్ద ఎత్తున రిటైర్మెంట్ ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి. శనివారం ఢిల్లీతో జరిగిన మ్యాచ్ సమయంలోనూ రిటైర్మెంట్ వార్తలు వచ్చాయి. ఇందుకు ప్రధాన కారణం మ్యాచ్‌కు ధోనీ తల్లిదండ్రులతో పాటు కుటుంబం హాజరయ్యారు. దాంతో ధోనీ రిటైర్మెంట్ ప్రకటించబోతున్నాడనే అందరూ అనుకున్నారు. తన రిటైర్మెంట్‌పై వస్తున్న వార్తలపై ధోనీ మౌనం వీడాడు. ఎట్టకేలకు వార్తలపై క్లారిటీ ఇచ్చాడు. ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న ధోనీ మాట్లాడుతూ.. 'నేను ఇంకా ఐపీఎల్ ఆడున్నాను. ప్రస్తుతం నా వయసు 43 సంవత్సరాలు. వచ్చే సీజన్ వరకు జులై నాటికి 44 ఏళ్లు వస్తాయి. మరో సీజన్ ఆడాలా? వద్దా? అనేది నిర్ణయించుకునేందుకు మరో పది నెలల సమయం ఉంది. తాను ఆడాలా? వద్దా ? అనేది నిర్ణయం తీసుకోను. ఆడగలనా? లేదా? అన్న నిర్ణయం శరీరం తీసుకుంటుంది' అని ధోనీ పేర్కొన్నాడు.

ఢిల్లీతో జరిగిన మ్యాచ్ అనంతరం కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్‌కు సైతం ఇదే ప్రశ్న ఎదురైంది. ధోనీతో రిటైర్మెంట్ గురించి చర్చించలేదని తెలిపాడు. అది తన పని కాదని.. నాకేమీ తెలియదని వ్యాఖ్యానించాడు. ధోనీతో కలిసి పని చేయడాన్ని ఆనందిస్తున్నానని.. ఇప్పటికీ బలంగా ముందుకు సాగుతున్నాడన్నాడంటూ స్పందించాడు. అయితే, ఐపీఎల్‌లో ఇప్పటి వరకు నాలుగు మ్యాచులు ఆడిన సీఎస్‌కే.. సీజన్‌లో ప్రారంభంలో ముంబయితో జరిగిన మ్యాచ్‌లోనే విజయం సాధించింది. ఆ తర్వాత మూడు మ్యాచుల్లో వరుసగా ఓటమిపాలైంది. ఆ దాంతో జట్టుపై అభిమానులతో పాటు మాజీ క్రికెటర్లు సైతం విమర్శలు గుప్పిస్తున్నారు. ఇప్పటికే ధోనీ బ్యాటింగ్ ఆర్డర్ చర్చనీయాంశంగా మారింది. బ్యాటింగ్‌లో ధోనీ ఏడు, తొమ్మిదో స్థానాల్లో బ్యాటింగ్‌కు వస్తుండడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే, ధోనీ తాను చివరలో బ్యాటింగ్‌కు వచ్చినా.. మెరుపులు మెరిపిస్తున్నాడు. ఇప్పటి వరకు ఆడిన నాలుగు మ్యాచుల్లో వరుసగా 0, 30 నాటౌట్, 16, 30 స్కోర్ చేశాడు. తనదైన శైలిలో అత్యద్భుతంగా రెండు స్టంప్ అవుట్స్ చేశాడు. ఇది చూసిన అభిమానులు అందరూ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అయితే, బ్యాటింగ్‌లో ఇంకా ధోని దూకుడును చూపించి జట్టును గెలిపించాలని అభిమానులు కోరుకుంటున్నారు.

## ప్రేక్షకులపై దాడికి ప్రయత్నించిన పాకిస్థాన్ క్రికెటర్




### కివీస్‌తో వన్డే సిరీస్‌లో పాక్ ఓటమి

### ఆటగాళ్లను హేళన చేసిన ప్రేక్షకులు

### పాక్ క్రికెటర్ ఖుష్‌దిల్ షా ఆగ్రహం... ఓ అభిమానిపైకి దూసుకెళ్లిన వైనం

### ప్రేక్షకుల ప్రవర్తనను ఖండించిన పీసీబీ

**న్యూజిలాండ్:** కివీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో పాకిస్థాన్ క్లీన్ స్వీప్ ఓటమి ఎదుర్కోవడంతో అభిమానులు మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో, స్టేడియంలో ఆటగాళ్లు, అభిమానుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. పాక్ క్రికెటర్ ఖుష్‌దిల్ షా ఏకంగా అభిమానులపై దాడికి యత్నించాడు. దీనిపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) స్పందించింది.

బే ఓవెల్ మైదానంలో జరిగిన చివరి మ్యాచ్‌లో న్యూజిలాండ్ చేతిలో పాకిస్థాన్ ఓడిపోయింది. దీంతో ఆగ్రహించిన కొందరు అభిమానులు ఆటగాళ్లను దూషించారు. డగౌట్‌లో ఉన్న ఖుష్‌దిల్ షాను లక్ష్యంగా చేసుకుని అసభ్యకరంగా మాట్లాడారు. వారిని వారించే ప్రయత్నం చేసినా వినకపోవడంతో ఖుష్‌దిల్ షా సహనం కోల్పోయి ఒక అభిమానిపైకి వెళ్లాడు. వెంటనే భద్రతా సిబ్బంది అతన్ని అడ్డుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి.

ఈ సంఘటనపై పీసీబీ ఒక ప్రకటన విడుదల చేసింది. పాక్ ఆటగాళ్లను లక్ష్యంగా చేసుకుని దూషించింది విదేశీ ప్రేక్షకులు అని వెల్లడించింది. వారి ప్రవర్తనను ఖండిస్తున్నామని పేర్కొంది. పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేసినప్పుడు ఖుష్‌దిల్ షా వారిని వారించడానికి ప్రయత్నించాడని, దీనికి ప్రతిస్పందనగా వారు మరింత అనుచితంగా ప్రవర్తించారని తెలిపింది. స్టేడియం అధికారులు జోక్యం చేసుకుని దురుసుగా ప్రవర్తించిన ఇద్దరు వ్యక్తులను బయటకు పంపించారని పీసీబీ పేర్కొంది. కాగా, ఆ ప్రేక్షకుల్లో కొందరు ఆఫ్ఘనిస్తాన్ కు చెందిన వారు ఉన్నట్లు సమాచారం.

# 'సింహాం వచ్చేసింది'..

### బుమ్రా రాకతో జోష్‌లో ముంబై ఇండియన్స్




**ముంబై:** ఐపీఎల్ 18వ సీజన్‌లో ఓటములతో సతమతం అవుతున్న ముంబై ఇండియన్స్ అభిమానులకు తీపి కబురు. ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఆదివారం జట్టుతో కలిశాడు. ఈ విషయాన్ని ముంబై ఫ్రాంచైజీ వెల్లడించింది. 'సింహం వచ్చేసింది. రాజుగా మళ్లీ తన సామ్రాజ్యాన్ని పాలించేందుకు సిద్ధంగా ఉంది' అనే క్యాప్షన్‌తో పోస్ట్ పెట్టింది. దాంతో, ఐదుసార్లు ఛాంపియన్ ముంబై మళ్లీ జోరు కొనసాగించడం పక్కా అని ఫ్యాన్స్ మురిసిపోతున్నారు.

వెన్నునొప్పి కారణంగా ఛాంపియన్స్ ట్రోఫీకి దూరమైన బుమ్రా ఐపీఎల్ ఆరంభ మ్యాచ్‌లకు అందుబాటులో లేడు. దాంతో, ఈ పేస్ గన్ రాక కోసం యాజమాన్యం, అభిమానులు ఎంతో ఆశగా ఎదురుచూశారు. ఈ క్రమంలోనే కెప్టెన్ హార్దిక్ పాండ్యా, కోచ్ మహేల జయవర్ధనేలు బుమ్రా కమ్ బ్యాక్ గురించి హింట్ ఇచ్చారు.

గాయం నుంచి కోలుకున్నాడని త్వరలోనే జట్టుతో కలుస్తాడని మీడియాతో చెప్పారు. అనుకున్నట్టే నేషనల్ క్రికెట్ అకాడమీ అతడికి నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ ఇవ్వడంతో ముంబై స్క్వాడ్‌తో కలిశాడు. ఏప్రిల్ 7న వాంఖడేలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో మ్యాచ్‌లో ఈ యార్కర్ కింగ్ బరిలోకి దిగే అవకాశముంది.

**సీనియర్లు ఉన్నప్పటికీ..**

ఆనవాయితీ ప్రకారం వరుసగా 13వ సీజన్‌ను ముంబై ఇండియన్స్ ఓటమితో ఆరంభించింది. తొలి పోరులో చెన్నై సూపర్ కింగ్స్ చేతిలో చిత్తుగా ఓడింది. ఆ తర్వాత విజయంతో ఖాతా తెరిచినా.. మళ్లీ పరాజయం మూటగట్టుకుంది. ట్రెంట్ బౌల్ట్, దీపక్ చాహర్ వంటి సీనియర్లు ఉన్నప్పటికీ.. అనుభవజ్ఞుడైన బుమ్రా లేకపోవడంతో ముంబై బౌలింగ్ పదును తగ్గింది. పవర్ ప్లేలోనే వికెట్లు తీసి శుభారంభం ఇచ్చే ఈ యార్కర్ కింగ్ రాకతో ముంబై టీమ్ మరింత పటిష్టంగా మారనుంది.




# 20 ఏళ్ల సినీ కెరీర్‌పై తమన్నా స్పందన

**యాక్టింగ్‌ను కేవలం వృత్తిగానే చూడలేదన్న తమన్నా**

**యాక్టింగ్‌ను కష్టంగా అనుకోకుండా ఇష్టంగా ఎంజాయ్ చేశానని వెల్లడి**

**ఇండస్ట్రీలోకి వచ్చి 20 ఏళ్లు అవుతుండటం ఎంతో ఆనందంగా ఉందన్న తమన్నా**

టాకీస్: ప్రముఖ నటి తమన్నా భాటియా సినీ పరిశ్రమలో అడుగుపెట్టి 20 ఏళ్లు పూర్తయ్యాయి. 2005లో 'చాంద్ సా రోషన్ చెహ్రా' చిత్రంతో ఆమె నటిగా తెరంగేట్రం చేశారు. తన 20 ఏళ్ల కెరీర్‌లో వివిధ భాషల్లో నటించి ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొన్నారు. తాజాగా ఆమె ప్రధాన పాత్రలో నటించిన 'ఓదెల 2' చిత్రం విడుదలకు సిద్ధంగా ఉన్న నేపథ్యంలో ఓ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె తన సినీ ప్రయాణానికి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తాను పదో తరగతి చదువుతున్నప్పుడే చిత్ర పరిశ్రమలోకి వచ్చానని, నటనను కేవలం వృత్తిగా కాకుండా ఇష్టంగా, ఆనందంగా చేశానని ఆమె అన్నారు.

నిజ జీవితంలో తాను కళాశాల విద్యను అభ్యసించలేకపోయినప్పటికీ, సినిమాల్లో మాత్రం విద్యార్థినిగా నటించానని ఆమె తెలిపారు. పరిశ్రమలో 20 ఏళ్లు పూర్తి చేసుకోవడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. కెరీర్ ప్రారంభించినప్పుడు ఇన్నేళ్లు కొనసాగుతానని అనుకోలేదని అన్నారు. ఈ సందర్భంగా తన 21వ పుట్టినరోజున జరిగిన ఒక సంఘటనను ఆమె గుర్తు చేసుకున్నారు. ఆ రోజు షూటింగ్ నుండి విరామం తీసుకుని ఇంటిలో ఉండగా, ఒక తమిళ పత్రికలో తనను నంబర్ 1 నటిగా పేర్కొంటూ ఒక ప్రత్యేక కథనం వచ్చిందని, అది చదివి తాను కన్నీళ్లు పెట్టుకున్నానని ఆమె అన్నారు. ఆ స్థాయికి త్వరగా చేరుకుంటానని తాను ఎప్పుడూ అనుకోలేదని ఆమె అన్నారు. నంబర్ 1 స్థానానికి చేరుకున్న తర్వాత, ఆ స్థానంలో కొనసాగడం అంత సులువు కాదని ఆమె అభిప్రాయ పడ్డారు. అది ఒక బాధ్యతగా భావించి, ప్రేక్షకులను అలరించే విధంగా సినిమాలు చేయాలనే లక్ష్యంతో ఈ స్థాయికి చేరుకున్నానని తమన్నా వివరించారు.




# విజయ్ సేతుపతి-పూరి జగన్నాథ్ ప్రాజెక్ట్‌లో టబు.!

టాకీస్: టాలీవుడ్ దర్శకుడు పూరి జగన్నాథ్ ప్రస్తుతం తమిళ నటుడు విజయ్ సేతుపతితో ఒక సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఒకప్పుడు పోకిరి, దేశముదురు, అమ్మనాన్న ఓ తమిళ అమ్మాయి వంటి బ్లాక్ బస్టర్‌లతో పాటు ఇండస్ట్రీ హిట్‌లను అందించిన పూరి ప్రస్తుతం సరైన విజయం కోసం ఎదురుచూస్తున్నాడు. ఈ క్రమంలోనే విజయ్‌తో చేతులు కలిపాడు. 'పూరి కనెక్ట్స్' ఈ సినిమాను నిర్మించనుండగా.. పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమాను నిర్మిస్తున్నట్టు తెలిపింది. రెగ్యులర్ షూటింగ్ జూన్ లో ప్రారంభమవుతుందని వెల్లడించింది. త్వరలోనే మరిన్ని అప్డేట్స్ ఇస్తామని



తెలిపింది. ఈ సినిమాకు సినీ నటి చార్మి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

అయితే ఈ మూవీలో హీరోయిన్‌కి సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఈ ప్రాజెక్ట్‌లో బాలీవుడ్ హీరోయిన్ టబు కీలక పాత్రలో నటించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. టబుకి నెగటివ్ షేడ్స్ ఉన్న కీలక పాత్రను పూరి ఆఫర్ చేసినట్లు సమాచారం. దీనిపై టబు కూడా ఒకే చెప్పినట్లు తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# దెబ్బలు పడతాయ్ రో!

**శ్రీలీలతో అభిమానుల అనుచిత ప్రవర్తన.. చేయి పట్టుకుని లాగిన ఆకతాయిలు**

టాకీస్: టాలీవుడ్ నటికి శ్రీలీలకు చేదు అనుభవం ఎదురైంది. ఒక సినిమా ఈవెంట్‌లో భాగంగా బాలీవుడ్ నటుడు కార్తిక్ ఆర్యన్‌తో కలిసి వెళుతుండగా.. గుంపులో ఉన్న ఆకతాయిలు ఆమె చేయి పట్టుకుని లాగారు. దీంతో అప్రమత్తమైన ఆమె బాడీగార్డ్‌లు వారి నుంచి శ్రీలీలను కాపాడారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. కార్తిక్ ఆర్యన్, శ్రీలీల జంటగా ఒక బాలీవుడ్ సినిమాలో నటిస్తున్న విషయం తెలిసిందే. సంగీత నేపథ్యంలో రాబోతున్న సినిమాతోనే శ్రీలీల బాలీవుడ్ ఎంట్రీ ఇవ్వబోతుంది. ఈ సినిమాకు అనురాగ్ బసు దర్శకత్వం వహిస్తుండగా.. గుల్షన్ కుమార్ టి-సిరీస్ ప్రెజెంటేషన్, ఎ టి-సిరీస్ ఫిల్మ్స్ అనురాగ్ బసు ప్రొడక్షన్ బ్యానర్‌లపై భూషణ్ కుమార్, క్రిషన్ కుమార్ నిర్మిస్తున్నారు. చాలా రోజుల తర్వాత ఈ సినిమాకు సంగీత దిగ్గజం ప్రీతమ్ సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమాను ఈ ఏడాది దీపావళికి ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం వెల్లడించింది.

Sreeleela



## వచ్చే శ్రీరామనవమికి బాక్సాఫీస్ వద్ద బిగ్ ఫైట్..

**రెండు సినిమాలపై భారీ అంచనాలు**

**టాకీస్:** టాలీవుడ్ సినిమా స్థాయి పెరిగింది. భారీ బడ్జెట్‌తో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాలు రూపొందుతున్నాయి. ఒకరిని మించి మరొకరు రూపొందిస్తున్నారు. అయితే వచ్చే శ్రీరామనవమికి టాలీవుడ్ నుండి రెండు బడా సినిమాలకి పోటీకి సిద్ధమవుతున్నాయి. బుచ్చిబాబు సాన దర్శకత్వంలో రామ్ చరణ్ హీరోగా తెరకెక్కుతున్న 'పెద్ది' సినిమా వచ్చే సంవత్సరం శ్రీరామనవమి సందర్భంగా మార్చి 26న రిలీజ్ చేస్తామని ప్రకటించారు. అలానే ప్యారడైజ్ సినిమా కూడా వచ్చే శ్రీరామనవమి 2026 మార్చ్ 26 న రిలీజ్ చేస్తామని అనౌన్స్ చేశారు. దీంతో ఈ రెండు సినిమాల మధ్య పోటీ పీక్స్ లో ఉంటుందని ఇప్పటి నుండే చర్చలు జరుపుతున్నారు.



నేచురల్ స్టార్ నాని ఈ మధ్య ఫ్యామిలీ ఆడియన్స్‌కు దూరంగా వెళ్తున్నారు. ఆయన సినిమాలలో రాను రాను వయొలెన్స్ మరీ ఎక్కువైపోతుంది. మొన్నొచ్చిన హిట్ 3 టీజర్ చూసాక.. వామ్మో అక్కడున్నది నానియేనా అని అందరికి అనుమానాలు వచ్చాయి. ప్యారడైజ్‌లోను నాని పాత్రని చూసి అందరు అవాక్కయ్యారు. నాని ఏంటి ఇంత వయోలెంట్‌గా మారాడని అందరు ముచ్చటించుకున్నారు. ఈ సినిమాతో నాని రికార్డ్స్ క్రియేట్ చేయడం ఖాయంగా కనిపిస్తుంది. మరోవైపు రామ్ చరణ్ నటించిన పెద్దిపై కూడా భారీ అంచనాలు ఉన్నాయి. గేమ్ ఛేంజర్ అంతగా ఆడకపోవడంతో ఆ సినిమా తర్వాత వస్తున్న పెద్ది సినిమాపై అంచనాలు పీక్స్‌లో ఉన్నాయి. ఈ రోజు శ్రీరామనవమి సందర్భంగా గ్లింప్స్ విడుదల చేశారు. ఇందులో రామ్ చరణ్ మరోసారి తన నట విశ్వరూపం చూపించి అదరగొట్టాడు. అసలు బుచ్చిబాబు టేకింగ్, రామ్ చరణ్ పర్‌ఫార్మెన్స్, రెహమాన్ బీజీఎం పెద్ది సినిమాపై అంచనాలు పెంచేసింది. ఇప్పటికే ఈ సినిమా మూడు షెడ్యూల్స్ షూటింగ్ కూడా పూర్తయింది. పాటలు కూడా రెడీ చేసేసారు. పెద్ది, ది ప్యారడైజ్ రెండు సినిమాలు పాన్ ఇండియా రిలీజ్ చేయనున్నారు. దీంతో బాక్సాఫీస్ వద్ద ఈ రెండు మాస్ సినిమాలు వచ్చే శ్రీరామనవమికి పోటీపడబోతున్నాయి. మరి ఈ పోటీ ఎంత రసవత్తరంగా ఉంటుందో చూడాలి.




## స్టన్నింగ్‌గా రామం ఫస్ట్ లుక్

**టాకీస్:** గోపీచంద్‌తో చిత్రాలయం స్టూడియోస్‌పై వన్ ఆఫ్ ది ప్రొడ్యూసర్‌గా వేణు దోనెపూడి విశ్వం సినిమాను తెరకెక్కించారని తెలిసిందే. తాజాగా ఈ బ్యానర్ నుంచి అదిరిపోయే అప్‌డేట్ అందించారు మేకర్స్. వేణు దోనెపూడి టీం నిర్మిస్తోన్న కొత్త చిత్రం రామం. ట్యాగ్‌లైన్‌తో వస్తోంది. శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేస్తూ పాన్ ఇండియా ప్రాజెక్ట్ రామం ఫస్ట్ లుక్ విడుదల చేశారు.

జైశ్రీరామ్ నినాదంతో ఉన్న జెండాను పట్టుకొని గుర్రపుస్వారి చేస్తూ ఉన్న లుక్ స్టన్నింగ్‌గా కనిపిస్తూ సినిమాపై అంచనాలు పెంచేస్తుంది. యోధుల గాథను ఆవిష్కరించే నేపథ్యంలో సినిమా ఉండబోతుందని ఫస్ట్ లుక్ ద్వారా తెలియజేశారు మేకర్స్.

సమస్త మానవాళికి తారక మంత్రం శ్రీరామనామం. ధర్మ సంస్థాపనకు శ్రీరామచంద్రుడు చూపిన బాటే కాదు.. అధర్మాన్ని నిర్మూలించేందుకు ఆయన కోదండం చేపట్టి చూపిన వీరత్వం గురించి.. అలాంటి గొప్ప సమగ్ర మూర్తిమత్వాన్ని ఆధారంగా అలనాటి రామరాజ్యాన్ని నేటి కాలానికి కనెక్ట్ చేస్తూ ఇప్పటివరకు రానట్వంటి వైవిధ్యమైన కథతో ఈ సినిమా మీ ముందుకు రానుందని చెప్పుకొచ్చారు వేణు దోనెపూడి.

ఈ సినిమాలో టాలీవుడ్‌కు చెందిన ఓ రైజింగ్ స్టార్ హీరోగా కనిపించబోతున్నాడని.. దేశవ్యాప్తంగా పాపులారిటీ ఉన్న యాక్టర్లు, సాంకేతిక నిపుణులు ఈ సినిమాలో భాగం కానున్నారని తెలిపారు. ఇంతకీ ఆ యంగ్ రైజింగ్ స్టార్ ఎవరనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.